21న మెగా జాబ్ మేళా

కలెక్టరేట్ : జిల్లాలో మెగా జాబ్ మేళాను ఈనెల 21న నిర్వహించనున్నట్టు జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి యు. సాయి కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్థానికవెంకటేశ్వరా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళాను ఉదయం 9 గంటలకు ప్రారంభమౌతుందన్నారు. ఈ మేళాలో 20 ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని వివరించారు. సుమారు 1042 ఉద్యోగాలను మేళా ద్వారా భర్తీ చేయనున్నట్టు తెలిపారు. విజయనగరం, విశాఖ, తుని, హైదరాబాద్ తదితర ప్రదేశాల్లో గల పరిశ్రమాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు bit. ly/43biYYa లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకుఎపి స్కిల్ డెవలప్మెంట్ హెల్ప్లైన్ 9988853335, లేదా స్కిల్ డెవలప్ మెంట్ హబ్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు 6305110947, భానుప్రసాద్ 6303493720, సురేష్ 7993795796 నెంబర్లకు సంప్రదించాలని ఆ ప్రకటనలో తెలిపారు.

వినియోగదారులకు విద్యుత్తు షాక్

- భారీగా ఛార్జీల పెంపుతో కష్టజీవి విలవిల
- లైటు వేసేందుకు భయపడుతున్న వినియోగదారుడు

ప్రజాశక్తి-పార్వతీపురంరూరల్/పాలకొండ/పాలకొండరూరల్

సామాన్యుల నెత్తిపై విద్యుత్ బిల్లుల బాంబు రెండు నెలల నుంచి పేలుతుంది. విద్యుత్ బాదుడికి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఫ్యాన్లు, ఎసిలు మాట పక్కనపెడితే పూర్తిగా ఇళ్లల్లో లైట్లు వేసుకోడానికి భయపడుతున్నారు. సామాన్యులకు కూడా వేలల్లో బిల్లులు రావడంతో ఆందోళన చెందుతున్నారు. కార్మికులు రోజంతా కష్టపడి కూలిడబ్బులు తెచ్చుకుని జీవిస్తున్న వారికి గత రెండు నెలల నుంచి వేలాది రూపాయలు విద్యుత్ బిల్లులు రావడంతో ఎలా చెల్లించాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. కొంతమంది విద్యుత్ బిల్లులు చెల్లించలేక ఇబ్బందులు పడుతూ అప్పులపాలవుతున్నారు. ఏప్రిల్, జూన్ నెలల్లో వచ్చిన బిల్లులు చూస్తే ప్రజలకు షాక్ కొడుతుంది. వాడిన యూనిట్లు తక్కువైనప్పటికీ బిల్లులు మాత్రం తడిసిమోపెడవుతుంది. విద్యుత్ శాఖ కార్యాలయానికి వెళ్లి బిల్లులు ఎక్కువ వచ్చాయని ప్రజలు ఫిర్యాదు చేస్తున్నా తామేమి చేయలేమని చేతులెత్తేస్తున్నారు. ప్రజలకు తెలియకుండా ఇలా భారాలు వేయడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పేదలకు వేల కోట్లరూపాయలు సంక్షేమ పథకాల రూపంలో ఇస్తున్నామని గొప్పలు చెప్పకుంటున్న పాలకులు ఇలా పరోక్షంగా వివిధ రూపాల్లో ఛార్జీలు వేసి తిరిగి తీసుకుంటు న్నారని విమర్శిస్తున్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకూ 9సార్లు పెంచిన విద్యుత్ చార్జీలు పెంచింది. దీంతో రోజూ వారీ పనులు చేసుకుంటున్న జెరాక్స్ సెంటర్, బార్బర్షాపులు, కార్పంటరీ, వాషింగ్ పాయింట్, వెల్డింగ్‌వర్క్సు, చిన్నహొటళ్లు, జ్యూస్‌పాయింట్, వాహనాలకు పెయింటింగ్ వర్కర్స్ ఒకటేమిటి విద్యుత్‌పై ఆధారపడి తమ దినసరి వ్యాపారం నడుపుకుంటున్న స్వల్ప ఆదాయ వర్గాలు కరెంట్ బిల్లులు అమాంతంగా పెరిగిపోవడంతో ఘోళ మంటున్నారు. పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయ జంక్షన్‌లో రామారావు జెరాక్స్ షాపు నిర్వహిస్తున్నాడు. ఆయనకు ప్రతినెలా సగటున రూ.750 నుంచి రూ.వెయ్యి వరకూ కరెంట్ బిల్లు చెల్లిస్తుండగా, ఇటీవల విద్యుత్‌శాఖ సర్దుబాటు ఛార్జీలు, ఛార్జీల పెంపుతో ఒక్కసారిగా రూ.1500 బిల్లు రావడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగంలో ఉపాధి కోసం జిరాక్స్ షాపుపెట్టుకుంటూ జీవనం సాగిస్తుండగా, ఇలా ఛార్జీల పేరిట తమ బతుకులపై దెబ్బకొట్టడం ప్రభుత్వానికి ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. దీనికితోడు నిత్యావసరాలు, ఇంటిఅద్దెలు, స్కూల్‌ఫీజులు, మందులు ధరలు వంటివి కూడా పెరగడంతో పేదలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పేదలు, దిగువ తరగతి వ్యాపారస్తుల బాధలను గమనించి తమకు జీవనాధరామైన విద్యుత్తుపై టారీఫ్‌లు తగ్గించి తమను ఆదుకోవాలని కోరుకుంటున్నారు.

కరెంట్ ఛార్జీల ప్రభావంతో ఆదాయానికి గండి

ఏ పనిచేయాలన్నా కరెంటు ఉంటేగానీ గడవని పరిస్థితి. పెరిగిన కరెంటు ఛార్జీల వల్ల, అంతంత మాత్రంగా ఉన్న అత్తెసరు ఆదాయాల్లో ఎప్పటికప్పుడు పెరుగుతున్న విద్యుత్ బిల్లులు చెల్లిస్తూ కుటుంబం నెట్టుకురావడం కష్టంగా ఉంది. ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలుతో పాటు, కరెంట్ సబ్సిడీలు అందజేసి పేదలను ఆదుకోవాలి.

భాస్కర్‌రావు, కార్పెంటర్, బైపాస్‌కాలనీ

ఎప్పటికప్పుడు విద్యుత్ ఛార్జీలు పెంచుకుపోతే ఎలా?

ఒకవైపున ఐరన్ మెటీరియల్ రేట్లు పెరిగిపోవడం వల్ల పనికి తగిని గిట్టుబాటు లభించక ఇబ్బందులు పడుతుంటే ఆదుకోవాల్సిన ప్రభుత్వం సర్దుబాటు చార్జీల పేరుతో మరోవైపు కరెంట్ ఛార్జీలను అమాంతంగా పెంచింది. దీనివల్ల ఆదాయం చాలక అప్పులు చేసి జీవనం సాగించాల్సిన పరిస్థితి.

శివ, హార్డ్‌వేర్ వెల్డింగ్ వర్కర్, ఎల్ఎన్‌పురం పార్వతీపురం మండలం

వేలల్లోనే బిల్లు చెల్లించాల్సి వస్తుంది

విద్యుత్ బిల్లులు వేలల్లోనే చెల్లించాల్సి వస్తుంది. విద్యుత్ వాడకం తక్కువైనప్పటికీ బిల్లులు మాత్రం ఎక్కువగా వస్తున్నాయి. గతంలో ఇదే నెలల్లో మాకు రూ.2వేలు బిల్లు రాగా ఈ ఏడాది ఈనెల రూ.3,983 బిల్లు వచ్చింది. ఇంత భారీ స్థాయిలో బిల్లులు రావడం అర్థం కావడం లేదు.

బతుకు భారం

కరోనా అనంతరం ఆదాయాలు తగ్గి ఇబ్బందుల్లో ఉన్న పరిస్థితుల్లో కరెంటు చార్జీల పెంపు మరింతగా కృంగదీస్తుంది. బార్బర్‌షాపు తెరిచిన దగ్గర నుండి మూసే వరకూ కరెటుతోనే సంబంధం, ఛార్జీలు పెరుతున్నాయంటే ఆదాయం తగ్గిపోతుందనే అర్థం. విద్యుత్ ఛార్జీలకు అనుగుణంగా వినియోగదారుల పెరగరు. కావున పెంచిన కరెంటు ఛార్జీలు తగ్గించి, బిల్లుల నుండి ఊరట కల్పించాలి.

మురళి, బార్బర్‌షాపు నిర్వాహకుడు, వెంకంపేట

భారీగా విద్యుత్ బిల్లు వచ్చింది

తనకు ఉచిత విద్యుత్ సౌకర్యం ఉంది. 100 యూనిట్లులోపు విద్యుత్ వాడితే ఒక్కరూపాయి కూడా బిల్లు చెల్లించక్కర్లేదు. ఇంతవరకు మే నెల కూడా ఒక్క రూపాయి చెల్లించలేదు. అయితే ఈ నెల మాత్రం ఉచిత విద్యుత్‌కు యగనామాపెట్టారు. రూ.620 బిల్లు చెల్లించాలని రశీదు ఇచ్చారు.

కె.సత్యనారాయణ, పాలకొండ

సర్వే నివేదిక బాగోపోతే సీటు లేదు

- పిన్నింటిని మార్చే అధికారం నీకెక్కడిది?
- భంజ్‌దేవ్‌తో కలిసి నిర్ణయాలు తీసుకోవాలి
- నియోజకవర్గ సమీక్షలో టిడిపి అధినేత చంద్రబాబు

ప్రజాశక్తి - సాలూరు

పనితీరుపై పార్టీ సర్వే నివేదికలు బాగోకపోతే సీటు మార్పు తప్పదు. పార్టీకి నష్టం జరుగుతుంటే చూస్తూ ఊరుకోనని టిడిపి అధ్యక్షులు చంద్రబాబు నాయుడు హెచ్చరించినట్లు తెలిసింది. బుధవారం అమరావతిలో గల పార్టీ కార్యాలయంలో సాలూరు నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిపై చంద్రబాబు నాయుడు నియోజకవర్గ నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నియోజకవర్గాల వారీగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. కొద్దిరోజుల క్రితం కురుపాం, పార్వతీపురం, పాలకొండ నియోజకవర్గాలను సమీక్షించారు. దీనిలో భాగంగా బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన కీలకమైన వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశమైంది. చంద్రబాబు నాయుడు సమీక్షకు ముందు మాజీ మంత్రి నక్కా ఆనందబాబు నియోజకవర్గం నుంచి హాజరైన ముఖ్య నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఒక్కో నాయకుడ్ని విడివిడిగా పిలిచి వారు చెప్పిన అభిప్రాయాలను చంద్రబాబుకు నివేదించారు. అనంతరం నిర్వహించిన సమీక్షలో సంధ్యారాణి తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. పాచిపెంట మండల అధ్యక్షుడు పిన్నింటి ప్రసాద్ బాబును ఎందుకు మార్చారంటూ సంధ్యారాణిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. మండలపార్టీ అధ్యక్షుడిని మార్చే అధికారం మీకెక్కడిదని నిలదీసినట్లు తెలుస్తోంది.

మండల పార్టీ అధ్యక్షుడి మార్పు విషయం రాష్ట్ర కార్యాలయానికి ముందు నివేదించారా అని ఆమెను ప్రశ్నించగా చేశానని చెప్పడంతో అక్కడే ఉన్న కార్యాలయ బాధ్యులను పిలిచి చంద్రబాబు ఆరా తీశారు. పాచిపెంట మండలపార్టీ అధ్యక్షుడి మార్పు విషయంపై రాష్ట్ర కార్యాలయానికి ఎలాంటి ముందస్తు సమాచారం లేదని నిర్ధారణ అయింది. మండల పార్టీ అధ్యక్షుడిగా పిన్నింటి ప్రసాద్ బాబు కొనసాగుతారని, ప్రస్తుతం అధ్యక్షుడు ముఖీ సూర్యనారాయణకు జిల్లా స్థాయిలో పదవి ఇస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో మాజీ ఎమ్మెల్యే ఆర్పీ భంజ్‌దేవ్‌తో కలిసి పని చేయాలని, ఇద్దరు కలిసి నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిసింది. మక్కువ మండలానికి చెందిన సీనియర్ నాయకులు పెంట తిరుపతిరావు తాను పార్టీలో చేర్చుకుంటే వద్దనడానికి మీరు ఎవరిని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. తిరుపతిరావును కలుపుకు పోవాలని సంధ్యారాణిని ఆదేశించినట్లు సమాచారం. పార్టీ కార్యాలయం ఇంటి వద్ద కాకుండా వేరొక చోట తీసుకోవాలని సూచించినట్లు తెలుస్తోంది. మొత్తమ్మీద సంధ్యారాణికి అధినేత చంద్రబాబు అక్షింతలు వేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. పనితీరు మార్చుకోకపోతే టికెట్ వుండదనే సంకేతాలు కూడా ఆయన అందజేశారు.

పలుచోట్ల భారీ వర్షం

ప్రజాశక్తి-సీతానగరం

మండలంలో బుధవారం సాయంత్రం ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. ఇటీవల ఎండలకు వరినారు మండలు ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ వర్షం పడడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సుమారు రెండు గంటల పాటు వర్షం పడ్డంతో పొలాల్లో నీరు నిల్వ ఉంది.

సాలూరు రూరల్ : గత పది రోజులు నుండి ఒక్కరోజు కూడా వర్షం లేక ఎండ వేడితో జనం అల్లడిపోతున్న తరుణంలో బుధవారం కురుసిన వర్షానికి సేదతీరారు. కొద్ది రోజుల క్రితం పడిన వర్షానికి రైతులు మొక్క జొన్న, పత్తి, వరి నారు నాటుకున్నారు. నాటిని నాటి నుండి వర్షాలు లేక నాటిన విత్తనాలు మొలకెత్త లేదు. ఈ నేపథ్యంలో కొంత మంది రైతులు మోటార్లు, ఇంజిన్‌లతోని వరినారు మడులను తడుపుకుంటున్నారు. ఈ వర్షంతో చాలా వరకు రైతులకు ఉపయోగకరమని హర్షం వ్యక్తం చేస్తున్నారు

నారంశెట్టి నవలకు మరో గౌరవం

ప్రజాశక్తి- పార్వతీపురం రూరల్

పట్టణానికి చెందిన ప్రముఖ బాల సాహితీవేత్త, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, లయన్ నారంశెట్టి ఉమామహేశ్వరరావు రచించిన "ఆనందలోకం" నవలకు మరో గౌరవం దక్కింది. వివరాల్లోకి వెళ్తే... నారంశెట్టికి కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కారాన్ని తెచ్చిపెట్టిన "ఆనందలోకం" నవలపై చేసిన పరిశీలనకు ఇటీవల ఎంఫిల్ పట్టా ప్రదానం చేశారు. నారంశెట్టి విలేకరులతో మాట్లాడుతూ చెన్నైకి చెందిన యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్ నుండి ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ నేతృత్వంలో జరీనాషేక్ చేసిన పరిశీలనకు గానూ ఎంఫిల్ పట్టాను ప్రదానం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. గతంలో నారంశెట్టి రచించిన వివిధ గ్రంథాలపై చెన్నై ప్రెసిడెన్సీ కళాశాల నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంఫిల్ పట్టాలు పొందగా, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి జాగరాన శరత్‌బాబు చేసిన పరిశోధనకు డాక్టరేట్ పొందారు.

తపాలా శాఖలో పర్యవేక్షకునిగా పనిచేసి విశ్రాంత జీవితం గడుపుతున్న నారంశెట్టి ఉమామహేశ్వరరావు సాహితీలోకానికి సుపరిచితులు. వీరి కలం నుంచి వెలువడిన 1500కు పైగా కథలు, గేయాలు, నవలలు, వ్యాసాలు, కవితలు అన్ని ప్రముఖ పత్రికల్లో ప్రచురణ పొందాయి. వీరి రచనల్లో ఇప్పటికి 31 పుస్తకాలు ముద్రించబడ్డాయి. ఆయన రాసిన "మేలెరిగిన మనిషి" కథా సంపుటికి హైదరాబాదుకి చెందిన బాల సాహిత్య పరిషత్ నిర్వహించిన గ్రంథాల పోటీలో ప్రథమ బహుమతి, 'వింత జలం' కథా సంపుటికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం సాహితీ ప్రతిభా పురస్కారం, 'ఇ-తరం కుర్రాడు' నవలకు తానా నవలల పోటీలో బహుమతి వచ్చింది. రైతు సింహాసనం నవలను అప్పటి భారత ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ప్రస్తుతం నారంశెట్టి బాల సాహిత్య పీఠం, ఉత్తరాంధ్ర రచయితల వేదికలకు అధ్యక్షులుగా ఉన్నారు. ఇటీవల కేంద్ర సాహిత్య అకాడమీ ప్రకటించిన బాల సాహిత్య పురస్కారానికి జ్యూరీగా కూడా వ్యవహరించారు. నారంశెట్టి ఆనందలోకం నవలపై పరిశీలనకు ఎంఫిల్ పట్టా ప్రదానం చేసినందుకు తెలుగు రక్షణ వేదిక జాతీయ అధ్యక్షులు పొట్లూరి హరికష్ణ హర్షం వ్యక్తం చేశారు. పట్టణానికి చెందిన లయన్స్ క్లబ్ సభ్యులు, సాహితీవేత్తలు నారంశెట్టిని అభినందించారు.

నిబంధనలకు అనుగుణంగా ఓటరు జాబితా

ప్రజాశక్తి-పార్వతీపురంరూరల్

ఎలక్షన్ కమిషన్ నిబంధనలు ఖచ్చితంగా పాటించి, ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఓటరు నమోదు అధికారులు, తహశీల్దార్లు ఇతర అధికారులతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనలను ప్రతి అధికారి తుచతప్పక పాటించాలన్నారు. జిల్లాలో మొత్తం ఓటర్ల జాబితాను సంసిద్ధం చేయాలన్నారు. 18ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరికీ ఫారం-6 గురించి తెలియజేసి ఓటర్లగా నమోదు చేయాల్సిన బాధ్యత ఎన్నికల అధికారులు, విఆర్ఒలపై ఉందని, తొలగింపులపై ఫారం-7 ద్వారా ప్రజలకు తెలియజేసి నోటీసు ఇచ్చి ఎందుకు ఓటు తొలగిస్తున్నామో ఓటరుకు తెలియజేసి మాత్రమే ఓటు తొలిగించాలని తెలిపారు. ఒకరికి ఒక ఓటు మాత్రమే ఉండాలని, ఇతర జిల్లాల్లో లేక నియోజకవర్గంలో అదనంగా నమోదై ఉంటే క్షుణ్ణంగా పరిశీలించి తొలిగించాలని అన్నారు. ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, పీజీ, మెడికల్ కాలేజీల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి కొత్తగా ఓటరు నమోదు చేయాలని తెలిపారు. ఓటరు జాబితాల్లో ఫోటో స్పష్టంగా ఉందో లేదో చూసుకొని పక్కా ఫోటో పొందుపర్చాలన్నారు. ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించాలని, వలసలు వెళ్లిన వారి జాబితా పక్కాగా ఉండాలని, ఒకే ఇంట్లో 10 ఓట్లు మించి ఉంటే క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు మాట్లాడుతూ ఓటరు నమోదు కార్యక్రమంలో నిమగ్నం అవుతూనే పోలింగ్ కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి అవసరమైన సదుపాయాలను పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మరుగుదొడ్లు, విద్యుత్, డబుల్ డోర్ రూమ్స్ తదితర సౌర్యాలు ఉన్నదీ లేనిదీ ఇప్పటి నుండే తనిఖీ చేయాలని సూచించారు. ఎన్నికలకు పక్కా ప్రణాళికతో సిద్ధంగా ఉంటే ఎన్నికల నిర్వహణ సజావుగా నిర్వహించవచ్చని, దీనికి ప్రతి అధికారి అంకితభావంతో పనిచేయాలన్నారు. సమావేశంలో పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, డిఆర్ఒ జె.వెంకటరావు, డి.సెక్షన్ సూపరింటెండెంట్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీతంపేట : ఓటర్ల జాబితాలో ఎటువంటి తప్పిదాలు ఉండకూడదని ఐటిడిఎ పీవో కల్పన కుమారి అన్నారు. బుధవారం పాలకొండ నియోజకవర్గంలోని నాలుగు మండలాల బిఎల్ఒలతో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఒ మాట్లాడుతూ ఈనెల 21 నుంచి ఆగస్ట్ 21 వరకు ప్రతి బిఎల్ఒ ఇంటింటికీ వెళ్లి సర్వే చేసి ఓటర్ల జాబితాలోని తప్పిదాలను సరిచేయాలన్నారు. సున్నా నంబర్‌తో ఉన్న ఇంటి పేర్లను జాబితాను బాగా పరిశీలించి వాటిని సరిచేయాలన్నారు. ప్రతి మండలంలో ఒక నోడల్ బిఎల్ఒను పెట్టుకోవాలన్నారు. ఫారం-8 ద్వారా తప్పులను సరిదిద్దుకోవాలన్నారు. బిఎల్ఒలు క్షేత్ర స్థాయిలో పర్యటించాలన్నారు. కార్యక్రమంలో నాలుగు మండలాల తహశీల్దార్లు, డీటీలు, ఎన్నికల డీటీలు, ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

30,31న ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ

ప్రజాశక్తి- కలెక్టరేట్

ఎస్ఎఫ్ఐ పార్వతీపురం మన్యం జిల్లా ప్లినరీ సమావేశాలు జులై 30, 31 తేదీల్లో సాలూరు పట్టణంలో జరుగుతుందని, ఈ సమావేశాలను విద్యార్థులు, విద్యావంతులు, మేధావులు జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.పండు, పి.రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక సుందరయ్య భవనంలో ప్లీనరీకి సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్బంగా పండు, రాజశేఖర్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభ దశ నుంచి విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యలపై అధ్యాయం చేసి, నిర్దిష్ట ప్రణాళికతో భవిష్యత్తులో విద్యార్థుల సమస్యల పరిష్కారం దిశగా కార్యక్రమాలు రూపొందించనున్నట్టు తెలిపారు. ఈనెల 30, 31 రెండు రోజుల పాటు సాలూరులో జరుగు ప్లీనరీ సమావేశాలకు జిల్లా నలుమూలల నుంచి ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు, జిల్లా, రాష్ట్ర నాయకత్వం హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.సింహాచలం, కె.భాస్కరరావు, శైలజ, హేమలత పాల్గొన్నారు.

నేడు వైస్ ఎంపిపి ఎన్నిక

ప్రజాశక్తి-పార్వతీపురంరూరల్

పార్వతీపురం మండల పరిషత్ వైస్ ఎంపిక ఎన్నిక గురువారం ఉదయం 12గంటలకు జరగనున్నట్లు ఎంపిడిఒ ఎస్.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో వైస్ ఎంపిపిగా పదవీబాధ్యతలు నిర్వహించిన పూడు శంకరరావు డిఎస్సీ 1998 బ్యాచ్‌లో ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడంతో తన పదవికి రాజీనామా చేశారు. ఈ కారణంగా ఖాళీ ఏర్పడిన వైస్‌ఎంపిపి-2 పదవికి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గురువారం ఎంపిక జరుగుతుంది. పార్వతీపురం మండలంలో 17 మంది ఎంపిటిసిలు ఉండగా, అందులో కృష్ణపల్లి భూతాల సుందరికి ఉద్యోగం వరించడంతో ఆమె రాజీనామా చేశారు. అలాగే డోకిశిల ఎంపిటిసి సంపంగి రమేష్, బందలుప్పి ఎంపిటిసి యాళ్ల ప్రమీల సర్పంచ్‌లుగా పోటీచేసి నెగ్గడంతో తమ పదవులుకు రాజీనామా చేశారు. దీంతో 17 మంది ప్రాదేశిక సభ్యులకు గాను 13మందే ప్రస్తుతం మిగిలారు. ఈసారి వైఎస్ ఎంపిపి-2 కోసం చినబొండపల్లి, ఎమ్మార్‌నగరం, తాళ్లబురిడి ఎంపిటిసి ఎంపిటిసి సభ్యులు బంకురు రవికుమార్, బడే రామారావు, మర్రాపు మంగమ్మ ఆశిస్తున్నప్పటికీ అన్యూహంగా అభ్యర్థులను ఎంపిక చేయడంలో తనదైన శైలిని ప్రదర్శించే స్థానిక ఎమ్మెల్యే అలజంగిజోగారావు ఈసారి వీరందరిని కాకుండా పార్టీకి అంకిత భావంతో పనిచేస్తున్న గిరిజన మహిళకు అవకాశం ఇస్తారనే చర్చ జరుగుతుంది. ఇదే జరిగితే గోచెక్క ఎంపిటిసి వాటిక సత్యవతికి ఆ పదవి వరించే అవకాశం ఉంది. ఏది ఏమైనా ఈ ఎంపికలో మరోమారు అలజంగి జోగారావు తన మార్కు రాజకీయం ప్రదర్శించేందుకు వేదిక సిద్ధంగా ఉంది.

మాతృ మరణాలపై సమీక్ష

ప్రజాశక్తి -పార్వతీపురం రూరల్

జూన్ నుండి ఇప్పటి వరకు జిల్లాలో సంభవించిన మాతృ మరణాలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.జగన్నాథరావు అధ్యక్షతన వైద్యాధికారులు, సిబ్బందితో స్థానిక జిల్లా ఆరోగ్య కార్యాలయంలో బుధవారం సబ్ కమిటీ సమీక్ష నిర్వహించారు. సాలూరు, జియ్యమ్మవలస, మక్కువ, కురుపాం మండలాల్లో జరిగిన మాతృ మరణాలపై నిర్వహించిన సమీక్షలో అందుకు గల కారణాలను విశ్లేషించారు. ఆశా, అంగన్వాడీ, ఎఎన్ఎం, సూపర్‌వైజర్, వైద్యుల ఆరోగ్య తనిఖీ వివరాలు, పరీక్షలు, పర్యవేక్షణ, ఏఏ ఆసుపత్రులకు రిఫర్ చేశారు, ఏ విధమైన ప్రమాదకర సూచికలు గుర్తించబడ్డాయి, తదితర అంశాలను పరిశీలించి అందుబాటులో ఉన్న వైద్య సేవలు ఎంత వరకు వినియోగించడం జరిగిందని ఆరా తీశారు. కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ బి.వాగ్దేవి, కమిటీ నోడల్ అధికారి డిఐఒ డాక్టర్ టి.జగన్మోహనరావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ వినోద్, డిప్యూటీ డిఎంహెచ్ఒలు విజయపార్వతి, వెంకటరమణ, పలువువురు వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగన్‌కు ప్రజా సమస్యలు పట్టవు : కళా

ప్రజాశక్తి - వీరఘట్టం

గాలిలో తిరిగిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజా సమస్యలు పట్టవని మాజీ మంత్రి పోలిట్ బ్యూరో సభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. మండలంలోని విక్రాంపురంలో భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర ప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బటన్ నొక్కడం తప్ప మరేమీ తెలియదన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక నిన్నటి వరకూ ధాన్యం కొనుగోలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు గురైనట్లు ఆయన గుర్తు చేశారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారి అభివృద్ధి విస్తరణ పనులు చేపట్టి రెండేళ్లయినా ఇప్పటికీ పనులు పూర్తికాలేదన్నారు. చేసిన పనులకు కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించలేదని చెప్పారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా కార్యకర్తలంతా జగన్‌ను బంగాళాఖాతంలో కలిపేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల నుండి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని దారి పొడవున బైక్ ర్యాలీ నిర్వహించి వైసిపి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంఛార్జి నిమ్మక జయకృష్ణ, మాజీ స్పీకర్ ప్రతిభ భారతి, గిడ్డి ఈశ్వరి, తోయక జగదీశ్వరి, బొబ్బిలి చిరంజీవి, పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, మండల అధ్యక్షులు ఉదయాన ఉదయ భాస్కర్, పట్టణ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, పారిచర్ల వెంకటరమణ, మాచర్ల అనిల్, పొన్నాడ నాగేశ్వరరావు, మాచర్ల నందీశ్వర రావు, గండిరామినాయుడు, వారాడ సుమంత్, కండాపు వెంకటరమణ, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీతంపేట: భవిష్యత్తు గ్యారెంటీ బస్సు యాత్ర భాగంగా సీతంపేటలో పాలకొండ నియోజకవర్గం ఇంచార్జ్ నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం రాగానే యువతకు ఉద్యోగులు కల్పిస్తామన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టో ప్రజలు ఆకర్షితులై బ్రహ్మరథం పడుతున్నారని పాలకొండ నియోజకవర్గం ఇన్చార్జి జయకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ స్పీకర్ కావలి ప్రతిభ భారతి, కె. అప్పలనాయుడు, బిడ్డిక చంద్రరావు, మండల అధ్యక్షులు సవర తోట మొఖ లింగం తదితరులు పాల్గొన్నారు.

బస్సుయాత్రలో మాట్లాడుతున్న కళావెంకట్రావు

పాలకొండ : రాబోయే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తుందనికిమిడి కళావెంకటరావు అన్నారు. బస్సు యాత్ర పాలకొండకు చేరుకుంది. ఈ సందర్భంగా జంపరకోట ప్రాజెక్టును పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పాలకొండ నియోజకవర్గ సమస్యలు పాలకులు పట్టించుకున్న దాఖలాల్లేవని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ స్పీకర్ ప్రతిభ భారతి, జయమణి, టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ నిమ్మక జయకష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు గండి రామినాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షులు గంటా సంతోష్ తదితరులు ఉన్నారు.

భామిని : స్థానిక కొరమ కూడలి నుంచి బత్తిలి వరకు నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారంటీ చైతన్య బస్సు యాత్ర నిర్వహించారు. మండలంలోని 3 కిలోమీటర్ల యాత్రలో టిడిపి కార్యకర్తలు ద్విచక్ర వాహనాలతో ఉత్సాహంగా పాల్గొని ప్రతి గ్రామంలో జయకృష్ణకు హారతులతో స్వాగతం పలికారు. అనంతరం బత్తిలిలో జరిగిన సభలో జయకృష్ణ మాట్లాడారు. కార్యక్రమం నియోజక వర్గ పరిశీలకులు కలమట విద్యాసాగర్, కిమిడి నాగార్జున, మండలి అధ్యక్షులు బోగాపురపు రవి నాయుడు, ప్రధాన కార్యదర్శి మెడిబోయిన జగదీశ్వరరావు, భూపతి ఆనందరావు, సాకేటి రామారావు, లోపింటి రాజేష్, కోరాడ రాజేష్, బిడ్డికి ప్రసాద్, కొల్ల మధు, అంపిలి కేశవ మరియు టి డి పి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తెలుగు తమ్ముళ్ల బాహాబాహీ

బయటపడ్డ గ్రూపులు

వీరఘట్టం :మండలంలోని విక్రంపురం వద్ద బుధవారం ప్రారంభించిన భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్రలో టిడిపి నాయకుల మధ్య ఉన్న గ్రూపుల పోరు బయటపడింది. సాక్ష్యత్తూ టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కిమిడి కళావెంకట్రావు సమక్షంలోనే తెలుగుతమ్ముళ్ల తోపులాట చోటు చేసుంది. బస్సు ఎక్కుతున్న సమయంలో నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి నిమ్మక జయకృష్ణ గ్రూపునకు చెందిన మండల అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, జామి లక్ష్మీనారా యణ, పొన్నాడ నాగేశ్వరరావు, గొర్లె గౌరునాయుడు, పడాల భూదేవి గ్రూపునకు చెందినకందాపు వెంకటరమణ, వారాడ సుమంత్ నాయుడు, తదితరుల మధ్య మాటా మాట పెరగింది. దీంతో కొంతమంది బస్సు కదలడానికి వీల్లేదని, ఎక్కిన వారంతా కిందకు దిగాలంటూ నినాదాలు చేశారు. బస్సు కదలడానికి వీల్లేదని ఒక గ్రూపు వారు అనగా, మీరెవరు చెప్పడానికంటూ తెలుగు తమ్ముళ్ల మధ్య తోపులాట జరిగింది. దీంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై ఎం.వెంకటరమణ విక్రంపురానికి చేరుకున్నారు. ఇరు గ్రూపుల నాయకులను సముదాయించి, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఇదిలా ఉండగా, పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గ్రూపులు వద్దు అంతా ఒకే తాటిపైన పనిచేయాలని ఇటీవల ఆదేశించినా, వాటి బేఖాతరు చేస్తూ వీధినపడడంతో తెలుగుతమ్ముళ్లు ముక్కున వేలేసుకుంటున్నారు.

చిదిమిలో ఫ్యామిలీ డాక్టర్

ప్రజాశక్తి - వీరఘట్టం

మండలంలోని చిదిమి గ్రామంలో బుధవారం 104 ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పి ఉమామహేశ్వరి రోగులకు తనిఖీలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శాంతి కుమారి, వైద్య సిబ్బంది, 104 సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు కంబరలో జగనన్న సురక్ష

ప్రజాశక్తి - వీరఘట్టం

మండలంలోని కంబర, కిమ్మి గ్రామాల్లో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ జి. జయంతి, ప్రసాదు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులంతా ఉదయం 10 గంటలకే హాజరుకావాలని ఆయన కోరారు.

ఎక్కడ చూసినా టిడిపికి ఆదరణే

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

పాలకొండ నియోజకవర్గంలో బుధవారం నిర్వహించిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి కురుపాం నియోజకవర్గం నుంచి పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కురుపాం ఇన్‌ఛార్జి తోయక జగదీశ్వరి మాట్లాడుతూ ఎక్కడ చూసినా టిడిపికి జనాదరణ పెద్ద సంఖ్యలో కనిపిస్తుందన్నారు. దీనికి కారణం వైసిపి ప్రభుత్వ నాలుగేళ్ల పాలనలో పూర్తిగా విఫలం కావడమేనని అన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో కురుపాం, పాలకొండ నియోజకవర్గాల్లో టిడిపి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి దొంకాడ రామకృష్ణ, నాయకులు గురాన శ్రీరామ్మూర్తి, కోలా రంజిత్ కుమార్ తదితరులు ఉన్నారు.

గర్భిణీ ప్రాణాలను కాపాడిన యువకుడు

ప్రజాశక్తి - బెలగాం

గరుగుబిల్లి మండలం ఉద్దవోలుకు చెందిన చింతాడ భారతి గర్భిణిని స్థానిక జిల్లా కేంద్రాసుపత్రికి చేర్పించారు. ఈమెకు అరుదైన ఒ నెగిటివ్ గ్రూప్ రక్తం అవసరమైంది. దీంతో రోగి బంధువులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు బోటు రామకృష్ణను ఆశ్రయించారు. రామకృష్ణ ఈ విషయాన్ని వాట్సప్ గ్రూపుల్లో తెలియజేయగా గంగిరెడ్డి జగదీష్ స్పందించి తన స్నేహితుడు, రక్తదాత కర్రి పవన్‌కు తెలియజేయగా ఆయన రక్తదానం చేసి గర్భిణి ప్రాణాలను కాపాడారు. ఈ మేరకు పవన్‌ను, జగదీష్‌ను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డైరెక్టర్ డాక్టర్ మంచిపల్లి శ్రీరాములు, మేనేజింగ్ కమిటీ సభ్యులు రామకృష్ణ, రోగి బంధువు అభినందించారు.

రెండో విడత కౌన్సిలింగ్‌కు దరఖాస్తులు

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

మండలంలోని భద్రగిరి నివాసాను బంధ పారిశ్రామిక శిక్షణ సంస్థలో రెండో విడత కౌన్సిలింగ్ కోసం అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సిహెచ్. సునీల్ కుమార్ కోరారు. మొదటి విడతలో సీట్లు పొందని విద్యార్థులు రెండవ విడత కౌన్సిలింగ్‌లో ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆగస్టు 3న అభ్యర్థులకు స్థానిక ఐటిఐలో కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. అభ్యర్థులు ఏ ఐటిఐ లో చేరదలుచుకున్నారో ఆ ఐటిఐ పేరును ఆన్‌లైన్‌లో ఆప్షన్ నమోదు చేసుకోవాలని తెలిపారు. భద్రగిరి ఐటిఐలో ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, వెల్డర్, కంప్యూటర్ అప్లికేషన్ తదితర కోర్సులు ఉన్నాయని అన్నారు.

నేడు ద్విచక్ర వాహనాల వేలం

ప్రజాశక్తి-పార్వతీపురంరూరల్

స్థానిక రూరల్ పోలీసు స్టేషన్‌లో గురువారం ఉదయం 10 గంటలకు వాహనాలకు వేలం నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఐ సింహాచలం బుధవారం తెలిపారు. వివిధ కేసుల్లో పట్టుబడిన 9 ద్విచక్రవాహనాలు, 1కారును వేలం వేయనున్నట్లు ఆయన తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా ఆసక్తిగలవారు వేలం పాటలో పాల్గొని పాడుకోవాలని తెలిపారు.

ప్లాస్టిక్ నిషేధంపై విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి - పాలకొండ రూరల్

పట్టణంలోని నీలమ్మ కాలనీలో గల రవీంద్రభారతి స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు ప్లాస్టిక్ బాగ్స్, ప్లాస్టిక్ కవర్లువాడకం పూర్తిగా నిషేధించాలని పేపర్ బాగ్స్, కవర్లు వాడాలని, ప్రకృతి పరిరక్షించుకోవాలని నినాదాలు చూస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. రవీంద్రభారతి స్కూల్ నుండి మెయిన్ రోడ్ గుండా కాంప్లెక్స్, కోట దుర్గమ్మ ఆలయం కూడలి వరకు పిల్లలంతా ప్లాస్టిక్ నిషేధించండి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రవీంద్రభారతి జోనల్ ఇంచార్జ్ వెంకటేష్, ప్రిన్సిపల్ టి.సుబ్రమణ్యం, ఎస్.నాగరాజు, చుక్క శ్రీనివాసరావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్‌పై సమావేశం

ప్రజాశక్తి - పాలకొండ

స్థానిక మండల మహిళా సమాఖ్య కేంద్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, ఫిషరీస్ కన్వర్జెన్స్ మీటింగ్ జిల్లా మత్స్యశాఖ అధికారి వేమూలు తిరుపతయ్య అధ్యక్షతన ఫుడ్ ప్రాసెసింగ్ స్కీం, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంపై బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పిఎంఎఫ్ఎంఇ డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ లక్ష్మి మాట్లాడుతూ 35శాతం సబ్సిడీతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు వినియోగించుకోవచ్చు అన్నారు. మత్స్యశాఖ జిల్లా అధికారి తిరుపతయ్య మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో పార్వతీపురం, సాలూరు డివిజన్‌లో 25 ఫిష్ ఆంధ్ర షాపులు, పాలకొండ డివిజన్‌లో 25 ఫిష్ ఆంధ్ర షాపులు ఉన్నాయన్నారు. మరో 15 షాపులు త్వరలో జిల్లాలో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మొబైల్ ఫిష్ వెండింగ్ యూనిట్స్ త్రీ వీలర్స్, లైవ్ ఫిష్ ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్ కూడా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొండ మత్స్య శాఖ అభివృద్ధి అధికారి గోపికృష్ణ, వెలుగు ఏపిఎం సూరమ్మ, గ్రామ మత్స్య సహాయకులు శోభన్, విజేత, ప్రత్యక్ష తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న సంఘం నాయకులు

20,21న గిరిజన సంఘం జిల్లా మహాసభ

ప్రజాశక్తి - పాలకొండ రూరల్

ఈనెల 20, 21 తేదీల్లో కురుపాంలో ఏపి గిరిజన సంఘం ఏడో జిల్లా మహాసభలు జరగనున్నట్లు ఆ సంఘం నాయకులు ఎం.తిరుపతిరావు, ఎస్.చిన్నారావు, ఎ.ఉరియా, గంగయ్య, ఎస్.రమేష్ తెలిపారు. ఈ మేరకు బుధవారం మహాసభల కరపత్రాన్ని ఎస్ రమేష్ పాలకొండలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలని, అగ్ని తెగుళ్ల వల్ల నష్టపోయిన జీడి పంటకు నష్టపరిహారం చెల్లించాలని, పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని, మంజూరు చేసిన పట్టాల్లో తప్పులు సరిచేయాలని, గిరిజన గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, తదితర సమస్యలతో పాటు జీవో 3, బోయ వాల్మీకి ఎస్టీల్లో విలీనం చేసే అంశాలు, విద్య, వైద్యం, ఉపాధి తదితర అంశాలపై మహాసభల్లో చర్చలు జరగబోతున్నాయని, భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు.

ఎమ్మెల్యేకు మండల కో-ఆర్డినేటర్ల కృతజ్ఞతలు

ప్రజాశక్తి - కురుపాం

సాక్షర భారత్ (వయోజన విద్య శాఖ)లో 8ఏళ్ల పాటు పనిచేసిన మండల కోఆర్డినేటర్లను టిడిపి ప్రభుత్వం తొలగించగా, ప్రస్తుత వైసిపి ప్రభుత్వం వీరిని సెట్ ఆంధ్ర కార్యక్రమంలో మండల రిసోర్స్ కోఆర్డినేటర్లుగా ఉద్యోగాలు కల్పించారు. ఇచ్చిన హామీ మేరకుఉద్యోగాలు కల్పించిన ముఖ్యమంత్రిని మండల కోఆర్డినేటర్స్ రాష్ట్ర యూనియన్ నాయకులు ఇటీవల తాడేపల్లిలో క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో భాగంగా ప్రస్తుతం ఉత్తర్వులు అందుకున్న నేపథ్యంలో కురుపాం నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన మండల రిసోర్స్ కోఆర్డినేటర్లు బుధవారం కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణిని తన అతిథి గృహంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నియోజకవర్గంలో గల ఐదు మండలాల మండల రిసోర్స్ కోఆర్డినేటర్లు జి.డిల్లీశ్వరరావు, పి. జయరాం, సిహెచ్ వైకుంఠరావు, రామకృష్ణ, రామారావు ఉన్నారు..

అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు

ప్రజాశక్తి- పార్వతీపురం

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై ఎపి వాలంటీర్స్ అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని వెంటనే చర్యలు తీసుకోవాలని బుధవారం పార్వతీపురం మన్యం జిల్లా ఎస్‌పికి జనసేన నియోజకవర్గ నాయకులు అక్కివరపు మోహన్ రావు ఆధ్వర్యంలో వినత పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వాలంటీర్ వ్యవస్థలో ఉన్న లోపాలని ఎత్తిచూపితే వాటిని సరి చేసుకోకుండా తిరిగి జనసేన అధినేతపై దుర్భాషలాడటం అన్యాయమన్నారు. రాష్ట్రంలో పాలన మారాలంటే పవన్ రావాలని కోరారు. రైతులకు అండగా నిలవాలన్నా, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించా లన్న పవన్ వల్లే సాధ్యమన్నారు. అనంతరం పార్వతీపురం వినాయక గుడి వద్ద పవన్ కళ్యాణ్ ఫోటోకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం, సీతానగరం, బలిజిపేట మండల అధ్యక్షులు ఆగూరు మని, పాటి శ్రీను, బంకురు పోలినాయుడు, జనసేన వీర మహిళా నాయకులు బోనెల గోవిందమ్మ, ఇందు, అనిల్ చంద్రిక, రాజన్నబాలు, స్వామినాయుడు, అప్పలనాయుడు,ఖాతా విశ్వేశ్వరరావు, రెడ్డి కరుణ, చిట్లు గణేశ్వరరావు, గొర్ల చంటి, గుంట్రెడ్డి గౌరీ శంకర్, రాజాన రాంబాబు, క్రరీ మణికంఠ, సురేష్, అన్నా బత్తుల దుర్గాప్రసాద్, నాని, పైల అప్పలరాజు, పైల శ్రీను, అక్కెన భాస్కర్, బలరాం, ప్రవీణ్, దుర్గ, కేశవరావు, పోల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం: ఎస్‌పికి వినితి పత్రాన్నిస్తున్న జనసేన నాయకులు

గుమ్మలక్ష్మీపురం: రాష్ట్రంలో ఇటీవల మహిళలు వరుసగా హత్యాచారాలకు గురవుతున్నప్పుడు ప్రశ్నిస్తే తప్పా అని ఇరిడి ఎంపిటిసి, జనసేన నాయకులు కద్రక మల్లేశ్వరావు స్థానిక ఎమ్మెల్యేకి ప్రశ్నించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వాలంటీర్లపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ స్థానిక ఎమ్మెల్యే స్పందించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పవన్ కళ్యాణ్ వాలంటీర్లు ఎవరిని కించపరచలేదని వాలంటీర్లు పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వారి అర్హత తగ్గ ఉద్యోగులు ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. ప్రతిభకు తగ్గ గౌరవ వేతనం ఎందుకు ఇవ్వడంలేదని, మీ చదువుకు తగ్గ ఉద్యోగాలు ఎందుకు కల్పించడం లేదని, ఇంకెంతకాలం శ్రమను దోపిడీ చేస్తారని ప్రభుత్వాన్ని వాలంటీర్లు నిలదీయాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ కేవలం వైసిపికే కాకుండా రాష్ట్ర మొత్తానికి చైర్‌పర్సన్ అన్న సంగతి గుర్తుంచుకోవాలన్నారు. వైసిపికి లబ్ధి చేకూర్చేందుకు కేవలం జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కి నోటీస్ ఇస్తే సరిపోదన్నారు. రాష్ట్రంలో మహిళల పట్ల జరుగుతున్న దాష్టీకాలు, దౌర్జన్యాలకు కారకులైన ప్రతీ ఒక్కరికి నోటీసులు ఇచ్చి వివరణ తీసుకొని రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

సాలూరు: రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన వాలంటీర్ల వ్యవస్థ రాజ్యాంగ విరుద్ధమని జనసేన నాయకులు రేగు మహేష్ చెప్పారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాలంటీర్లపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆయన దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం సరికాదన్నారు. అధికార పార్టీ నాయకులే వాలంటీర్లను ఉసిగొల్పి ఆందోళన చేయించడం చూస్తుంటే ప్రభుత్వం జనసేనానిని చూసి భయపడుతున్నట్లు అర్థమవుతోందని చెప్పారు. ఎపి మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ వైసిపి నాయకురాలిగా వ్యవహరించారన్నారు. రాష్ట్రంలో ఎంతోమంది మహిళలు హత్యలు, అత్యాచారాలకు గురవుతుంటే మహిళా కమిషన్ చైర్‌పర్సన్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో జనసేన నాయకులు శివకృష్ణ ఉన్నారు.

తుస్సుమన్న టిడిపి బస్సుయాత్ర

కురుపాం: నియోజకవర్గంలో మంగళవారం జరిగిన టిడిపి బస్సు యాత్ర తుస్ యాత్ర అయిందని ప్రజలు చర్చించుకుంటున్నారని స్థానిక ఎమ్మెల్యే పి.పుష్పశ్రీవాణి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి గిరిజన గ్రామానికి రోడ్డు, తాగునీరు, మౌలిక సదుపాయాలు కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంటే అది చూసి ఓర్వలేక అభివృద్ధిపై మాట్లాడకుండా వ్యక్తిగత విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. టిడిపి చేపట్టిన బస్సు యాత్రలో కనీసం టిడిపి కార్యకర్తలు కూడా పాల్గొనలేక అయోమయంలో పడ్డారని, అటువంటిది వీరు విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కురుపాం మండల కేంద్రంలో గిరిజన ఇంజనీరింగ్ కళాశాల పనులు జరుగుతున్నది అభివృద్ధి కాదా, కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని, గుమ్మలక్ష్మీపురం ఆస్పత్రిలో శరవేగంగా నిర్మాణ పనులు జరుగుతున్నాయని ప్రతి గిరిజన గ్రామంలో రహదారి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అంతేకాక టిడిపి నాయకులున్న గ్రామాలు కూడా రహదారులు, మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నాడు నేడు ద్వారా పాఠశాలను రూపు రేఖలు మార్చామని ఇవన్నీ అభివృద్ధి కాదా అని ఎద్దేవా చేశారు. విలేకరుల సమావేశంలో ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పిటిసి జి. సుజాత, వైసిపి గ్రీవెన్స్ జిల్లా అధ్యక్షులు శెట్టి నాగేశ్వరరావు, వాణిజ్య విభాగాల జిల్లా అధ్యక్షులు అంధవరపు కోటేశ్వరరావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు షేక్‌నిసార్, స్థానిక మేజర్ పంచాయతీ సర్పంచ్ జి.సుజాత, ఉప సర్పంచ్ షేక్ ఆదిల్, ఎంపీటీసీలు వి. బంగారునాయుడు, టివిఎస్ స్వామియోజులు, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపితోనే రాష్ట్రాభివృద్ధి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి- పాలకొండ

వైసిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. పాలకొండ నియోజకవర్గంలో 16 రోడ్లును అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం రూ.6.15 కోట్లు నిధులు మంజూరు చేస్తూ పాలనాపరమైన అనుమతులు మంజూరు చేసినట్లు బుధవారం వీరు తెలిపారు. కొద్ది రోజుల్లో ఈ రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ముఖ్యంగా వీరఘట్టం మండలంలోని చిదిమి-పాలమెట్ట రహదారికి రూ.1.40 కోట్లు నిధులు మంజూరైనట్లు తెలిపారు. పాలకొండ మండలంలో లుంబూరు - పెద్ద కోటిపల్లి రోడ్డుకు రూ.25 లక్షలు, అన్నవరం జంక్షన్ నుండి డిఎవి స్కూల్ వరకు రూ.20 లక్షలు, జంపరకోట పంచాయతీలోని అక్కిరాజుపేటలో సీసీ రోడ్డు, పైప్ కల్వర్టుకు రూ.10 లక్షలు, కోదుల వీరఘట్టంలో సీసీ రోడ్డుకు రూ.10 లక్షలు, సీతంపేట మండలంలో ముత్యాలు జంక్షన్ నుండి కోతాం గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.1.50 కోట్లు, పెద్దవంగర గ్రామంలో సీసీ రోడ్డుకు రూ.60 లక్షలు, పీహెచ్ రోడ్డు నుండి దిగువ దర్బా సీసీ రోడ్డుకు రూ.37 లక్షలు, వలగెడ్డ నుండి కోడిగుడ్డుగూడకు రూ.30 లక్షలు, బీటీ రోడ్డు నుండి రూపాయి గ్రామానికి సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.25 లక్షలు, మొగదార - రామన్నగూడ రోడ్డుకు రూ.25 లక్షలు, మొగదార - మొగదార గూడకు రూ.15 లక్షలు, వలగెడ్డ గ్రామంలో రోడ్డు నిర్మాణానికి రూ.15 లక్షలు, కొత్తవలసలో రోడ్డు నిర్మాణానికి రూ.15 లక్షలు, కిట్టాలపాడు జంక్షన్ నుండి గ్రామంలోకి రోడ్డు నిర్మాణానికి రూ.8 లక్షలు, భామిని మండలంలో మూలగూడ - లివిరి జంక్షన్ వరకు రోడ్డు నిర్మాణానికి రూ.30 లక్షలు చొప్పున నిధులు మంజూరైనట్లు తెలిపారు. కొద్ది రోజుల్లోనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-పార్వతీపురంరూరల్

ఈనెల 21న జరగబోయే జాబ్ మేళాను నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలు పొందాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య శిక్షణ అభివద్ధి సంస్థ జిల్లా మేనేజర్ ఉరిటి సాయికుమార్‌తో కలిసి కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువు పూర్తి చేసిన యువతకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ద్వారా ఉద్యోగాలు సంపాదించేందుకు అవసరమైన శిక్షణను అందజేయడమే కాకుండా వారికి మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. బహుళ జాతి కంపెనీలతో పాటు రాష్ట్రానికి చెందిన పలు కంపెనీలతో మాట్లాడి ప్రతి జిల్లా పరిధిలో ఉద్యోగ మేళా నిర్వహించి స్థానికంగా గల యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. కావున ఈనెల 21న జరగనున్న జాబ్ మేళాలో జిల్లాతో పాటు నియోజకవర్గ పరిధిలో గల యువత పాల్గొని జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బి రమేష్, పలువురు వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జోగారావు

తాగునీటి సమస్యను పరిష్కరించండి

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

పట్టణంలోని 25వ వార్డులో గల బొగ్గులవీధిలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ జె.రామఅప్పలనాయుడుకు, తాగునీటి విభాగం ఇంజనీర్ అధికారులకు పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి పాకల సన్యాసిరావు బుధవారం లేఖ రాశారు. వార్డులోని మద్దాలవారివీధి (బొగ్గులవీధి)లో గత మూడు నెలలుగా కుళాయిల నుంచి మంచినీరు అరకొరగా ఇస్తున్నారని, ఏడాదికి రూ.960 పన్ను చెల్లిస్తున్నారని, అయితే తాగునీరు సక్రమంగా చెల్లించకపోవడం అన్యాయమని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వీధిలో ఉన్న 72 కుళాయిలకు మూడు నెలలుగా అరకొరగా నీరుసరఫరా చేస్తున్నారన్నారు. కొంతమంది ఇళ్ల యజమానులు అత్యధిక సామర్థ్యం గల మోటార్లు పైపులకు పెట్టుకుని మంచినీళ్లను ట్యాంకులకు ఎక్కిస్తున్నారని, దీంతో మిగతా వారికి తాగునీరు పూర్తిస్థాయిలో అందడంలేదని అన్నారు. ఈ పరిస్థితిపై గతంలో మున్సిపల్ కమిషనర్‌కు, ఇంజనీరింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా చిత్తశుద్ధితో పనిచేసి తమవీధి ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు. లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి - సీతానగరం

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మండలంలోని నిడుగల్లు జెడ్‌పి ఉన్నత పాఠశాలలో పనిచేసిన గౌరీ ప్రసాద్, ఎంఎస్ బోసు బదిలీ అయ్యారు. వీరిని బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరడాన శివున్నాయుడు ఆధ్వర్యంలో సన్మానించి వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా శివున్నాయుడు మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయులకు ఎక్కడికి వెళ్లినా గుర్తింపు ఉంటుందన్నారు. వారి సేవలు పాఠశాలకు ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఆత్మీయ వీడ్కోలు

భామిని : మండలంలోని వడ్డంగి నుంచి బదిలీపై వెళ్తున్న సచివాలయం ఉద్యోగిని కె.గౌతమి, పాఠశాల ఉపాధ్యాయులు వై.గౌరు నాయుడు, జె.సత్యనారాయణ, పి.అనితకు స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వైసిపి సీనియర్ నాయకులు బోదేపు శ్రీనుబాబు మాట్లాడుతూ ఉద్యోగులుగా మీరు అందించిన సేవలు మరచిపోలేవని, ప్రజలకు సేవ చేసే భాగ్యం అతి కొద్ది మందికి ఉద్యోగ రూపంలో లభిస్తుందని, సమాజాన్ని గొప్పగా తీర్చిదిద్దా గలిగే వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని కొనియాడారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బోదేపు రఘుపతి నాయుడు, సర్పంచ్ కొండగొర్రి ఉషారాణి, హెచ్ఎం పృథ్వీ, ఉపాధ్యాయులు రోహిణీశ్వరరావు, హేమంత్, సచివాలయం సిబ్బంది, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎఒ శ్రావణ్‌కుమార్

పలగరలో పొలంబడి

ప్రజాశక్తి- బలిజిపేట

మండలంలోని పలగర గ్రామంలో బుధవారం పోలంబడి కార్యక్రమాన్ని ఎఒ శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు కలుపు మందులు పైన అవగాహన ఉండాలన్నారు. కలుపు రాకుండా ముందర వాడవలసిన మందులు, కలుపు వచ్చినాక వాడవలసిన మందులు గురించి తెలియజేశారు. పురుగు మందులు పిచికారీ చెయ్యడం వల్ల మానవులు పైన కలిగే ఇబ్బందులు గురించి వివరించారు. అనంతరం పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అడ్డూరివలసలో వైద్యశిబిరం

ప్రజాశక్తి- పార్వతీపురంరూరల్

మండలంలోని పెదబొండపల్లి పిహెచ్‌సి పరిధిలోని అడ్డూరి వలసలో బుధవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి డాక్టర్ అనూష ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అడ్డూరి వలసతో పాటు రావికోన, కొత్తవలస, రంగాలగూడ, గ్రామాల నుండి రోగులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎల్ఎంహెచ్ఒ ఊర్మిళ తదితర వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

గిడ్డంగుల కేంద్రంతో రైతుకు మేలు

ప్రజాశక్తి- సీతంపేట

మండల కేంద్రంలో గిడ్డంగులు కేంద్రాన్ని ఎమ్మెల్యే కళావతి బుధవారం ప్రారంభించారు. ఆర్ట్స్ సంస్థ, నాబార్డ్ సహకారంతో నిర్మించిన ఈ కలెక్షన్స్ సెంటర్‌కు ఉద్యాన శాఖ రూ. 11.25లక్షలు ఎపిఒ రూ.3.75 లక్షలు కేటాయించి నిర్మించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కలెక్షన్ సెంటర్ ద్వారా రైతులు పండించిన అటవీ ఉత్పత్తులలో మార్కెట్ ధర వచ్చే విధంగా విక్రయాలుంటాయన్నారు. రైతులకు పైనాపిల్, పసుపు, చింతపండు, అల్లం ఒక దగ్గర చేర్చుకుని ఈ కలెక్షన్ సెంటర్‌లో పెట్టుకుంటే మంచి లాభాలు వస్తాయన్నారు. నాబార్డు డవలప్‌మెంట్ మేనేజర్ తుపాకుల నాగార్జున మాట్లాడుతూ ఈ రైతు ఉత్పత్తుల కంపెనీలు పండించిన పంటలు మార్కటింగ్ చేసుకుని తద్వారా వస్తే విలువ ఆధారిత అభివృద్ధి చేయించాలని ఆదివాసి ప్రాంతాల్లో ఈ యొక్క రైతు ఉత్పద్దాల కంపెనీలో మంచి ఫలితాలు ఇస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డు డైరెక్టర్ ఎన్. సన్యాసిరావు జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి, మండల ఉద్యానవన శాఖ అధికారి సవరలక్ష్మి, జెడ్‌పిటిసి సవర రాము, సవర సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

గిడ్డంగుల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కళావతి

సమస్యల పరిష్కారానికే గడపగడపకు..

ప్రజాశక్తి - కురుపాం

సమస్యల పరిష్కారానికే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే పాముల పుష్ప-శ్రీవాణి అన్నారు. మండలంలోని జి. శివడ, అంటిజోల, తాటిపాడుగూడ, కించాయిగూడ, పెద్ద అంటి జోల గిరిజన గ్రామాల్లో బుధవారం ఆమె పర్యటించి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందే తీరును అడిగి తెలుసుకున్నారు. ఇంకేమైనా సమస్యలుంటే సచివాలయ సిబ్బందికి, వాలంటర్లకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బి. మిన్నారావు, ఎంపిపి శెట్టి పద్మావతి, జెడ్‌పిటిసి సభ్యులు జి. సుజాత, జిల్లా కో ఆప్షన్ సభ్యులు షేక్ నిసార్, మండల కన్వీనర్ ఐ.గౌరీశంకర్, వాణిజ్య విభాగాల వైసిపి జిల్లా అధ్యక్షులు అంధవరపు కోటేశ్వరరావు, నాయకులు గురుబిల్లి రాజారావు, మైనార్టీ విభాగ నాయకులు షేక్ నూరెళ్ళ తదితరులు పాల్గొన్నారు.



పథకాలు గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

విద్యార్థులను ప్రోత్సహించేందుకే అమ్మఒడి

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

చదువుకునే విద్యార్థులను ప్రోత్సహించేందుకే ప్రభుత్వం ప్రతి ఏడాది అమ్మఒడి పేరుతో ఇస్తున్న నగదును ఇస్తుందని రెండవ ఎంఇఒ జనార్దన్ నాయుడు కోరారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న అమ్మఒడి నాలుగో విడత కార్యక్రమం పై బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకుంటున్న పేద విద్యార్థులకు అమ్మబడి పథకం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు బాగా మెరుగుపడ్డాయని, క్రమం తప్పకుండా ప్రతి విద్యార్థి పాఠశాలకు వచ్చి క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి నిమ్మక శేఖర్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు బొత్తాడ గౌరీ శంకర్‌రావు, రజక కార్పొరేషన్ డైరెక్టర్ జి.గిరిబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిడ్డిక భీముడు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఇఒ జనార్ధన్‌నాయుడు

పారదర్శకంగా పథకాల అమలు

ప్రజాశక్తి - సాలూరు

వైసిపి ప్రభుత్వ హయాంలో పేదలకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు పంపిణీ చేస్తున్నట్లు జెసిఎస్ కన్వీనర్ గిరిరఘు చెప్పారు. బుధవారం పట్టణంలో పదో సచివాలయం పరిధిలో ఉన్న 20,21,22 వార్డులకు చెందిన లబ్ధిదారులకు జగనన్న ఇళ్ల పట్టాలు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో టిడిపి హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో పథకాల మంజూరుకు వేలాది రూపాయలు లంచాలు తీసుకున్న సాంప్రదాయం ఉండేదన్నారు. ఈ నాలుగేళ్లలో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు నేరుగా సంక్షేమ పథకాలు అందేలా చూస్తున్నామన్నారు. కావున ఇలాంటి ప్రభుత్వాన్ని ప్రజలు మళ్లీ గెలిపించుకోకపోతే నష్టపోతారని గిరిరఘు చెప్పారు. కార్యక్రమంలో 20,21 వార్డుల ఇన్‌ఛార్జులు పి.వాసుదేవరావు, పి.రామకృష్ణ పాల్గొన్నారు.

డెంగీ పట్ల అప్రమత్తం

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

డెంగీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి జె.మోహనరావు ప్రజలకు సూచించారు. మండలంలోని మల్లుగూడ, కుంభయ్యగూడలో బుధవారం డెంగీ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వర్షాకాలంలో ఎక్కువ శాతం డెంగీ రోగుల సంఖ్య కనిపిస్తుందన్నారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలు, మురికి కాలువల వద్ద నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, ప్లాస్టిక్ వస్తువులు తొలగించి పారిశుధ్య వాతావరణం నెలకొల్పాలని కోరారు. బోర్లు, వీధి కొళాయిలు వద్ద క్లోరినేషన్ చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త పి.రాధాకృష్ణ, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

ప్రజాశక్తి - సీతంపేట

స్థానిక ప్రభుత్వ డిగ్రీకాలేజీలో బుధవారం ఫ్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ విద్యార్థులు మూడేళ్ల డిగ్రీ విద్యను అభ్యసించి ఉన్నత చదువుల కోసం కళాశాలను విడిచి వెళ్తున్న తరుణంలో జూనియర్ విద్యార్థులు వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు అధ్యక్షతన వహించిన ప్రిన్సిపల్ డాక్టర్ పి.జీవనజ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని, ఉన్నతమైన చదువులు చదివి మంచి కెరీయర్‌ను అభివృద్ధిపర్చుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రభాకర్, అధ్యాపకులు మంజుల, డాక్టర్ శంకరరావు, బి.నరేష్, విజయలక్ష్మి, రమేష్, రామకృష్ణ, అప్పలనాయుడు, శంకరరావు, ఐఎపిఎస్‌సి కో-ఆర్డినేటర్ ఎం.రవికుమార్ జెకెసి కోఆర్డినేటర్ చంద్రభూషణం విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ జీవనజ్యోతి

ఇంట్లో చొరబడి మహిళపై దాడి

ప్రజాశక్తి- సీతంపేట

మండలంలోని హడ్డుబంగిలో వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్న వైసరాజు గోపాలరాజు తన భార్య శోభారాణితో కలిసి రహదారి పక్కన నివాసం ఉంటున్నారు. తన ఇంట్లోనే కిరణా దుకాణం నడుపుతున్నారు. ఈ మేరకు కిరాణా షాప్‌కు అవసరమైన సామాన్లు కోసం గోపాల్ రాజు బుధవారం కొత్తూరు వెళ్లారు. ఈ విషయం గమనించిన గుర్తు తెలియని వ్యక్తి ఉదయం 11:30 గంటల సమయంలో గోపాల్‌రాజు ఇంటికి వెళ్లి రూ.20 రూపాయలు జంతికలు ప్యాకెట్టు కొనుగోలు చేశాడు. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో శోభారాణి మెడలో ఉన్న బంగారు ఆభరణాలను దొంగలించడానికి ప్రయత్నించాడు. ఆమె తీవ్రంగా ప్రతిఘటించడంతో సమీపంలో ఉన్న పెద్ద బండరాయితో తలపై తీవ్రంగా మొదాడు. అంతటితో ఆగకుండా చాకుతో మెడను కోయడానికి ప్రయత్నించాడు. ఈ పెనుగులాటలో చాకు మెడకు తగిలి తీవ్రంగా రక్తం కారుతున్నప్పటికీ శోభరాణి తీవ్రంగా ప్రతిఘటించింది. రక్షించండంటూ పెద్ద పెద్ద కేకలు వేసింది. అటుగా వెళుతున్న రవణమ్మ శోభరాణి కేకలు విని ఇంటిలోకి వెళ్లి చూసింది. రక్తపు మడుగుల్లో పడి ఉన్న శోభారాణి చూసి పెద్దగా కేకలు వేసింది. దీంతో అగంతుకుడు శోభారాణి మెడలో ఉన్న ఆభరణాలను తెంపుకొని వెనుక భాగం నుండి పారిపోయాడు. అదే సమయంలో వర్షం పెద్ద ఎత్తున కురవడంతో ఈ సంఘటన ఎవరు గుర్తించలేకపోయారని గ్రామస్తులు తెలిపారు. కొత్తూరు సామాన్లకు వెళ్లి తిరిగి వచ్చిన భర్త గోపాల్ రాజు జరిగిన సంఘటన చూసి దిగ్భ్రాంతికి గురయ్యాడు. చావు బతుకులు మధ్య రక్తపు మడుగుల్లో పడి ఉన్న భార్య శోభరాణిని చూసి కన్నీటి పర్యంతమయ్యాడు. వెంటనే 108కు సమాచారం అందజేసి సీతంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్య కోసం శ్రీకాకుళం సర్వజన ఆస్పత్రికి తరలించారు. దీనిపై భర్త గోపాల్ రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నీలకంఠ రావు తెలిపారు. ఈ సంఘటన సంబంధించి అగంతకుడు ముందుగానే రెక్కీ నిర్వహించి ఈ అగత్యానికి పాల్పడి ఉంటాడని తెలిసిన వారే ఈ పని చేసి ఉంటారని అక్కడ జరిగిన సంఘటన చూసిన గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఈ దాడికి పాల్పడిన వ్యక్తి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

ప్రజాశక్తి

శృంగవరపుకోట నియోజకవర్గ శాసన సభ్యులు

కడుబండి శ్రీనివాసరావు

జన్మదినోత్సవ ప్రత్యేక అనుబంధం

Advt. Feature

గురువారం 13-7-2023 | విజయనగరం జిల్లా | 8 పేజీలు

- శృంగవరపుకోట నియోజకవర్గంపై చెరగని ముద్ర
- గడపగడపకు ద్వారా 58 వేల కుటుంబాలను పలకరించిన కడుబండి
- జగనన్న మనసులో ఎమ్మెల్యేగా సుస్థిర స్థానం

ప్రజా సేవకై రాజకీయాల్లోకి

ఆయన రాజకీయాలకు కొత్త ...అమెరికాలో ఉద్యోగం.. స్థానికేతరుడు.... కుల్లు రాజకీయాలు ఆకళింపు చేసుకోగలడా? చీకటి కుతంత్రాలు మధ్య ఇమడగలడా? అసలు ఎమ్మెల్యేగా రాణించగలడా? నిన్నటి వరకు ఆయన పట్ల ఎన్నో చర్చలు... అభిప్రాయాలు... కానీ నాలుగేళ్లు ఎమ్మెల్యే ప్రస్థానంలో అవన్నీ పటాపంచలయ్యాయి.. అధినేత మనసు గెలిచిన ఎమ్మెల్యేల సరసన సుస్థిర స్థానాన్ని సంపాదించారు. నియోజకవర్గంలో 86,234 కుటుంబాలకు 57,321 కుటుంబాలను తన ఆత్మీయ పలకరింపుతో యోగక్షేమాలు అడిగి తెలుసుకుని ప్రజల మనసులు గెలుచుకున్నారు. సంక్షేమ పథకాలతో పాటు కష్టంలో ఉన్న ఎంతో మందికి ముఖ్య మంత్రి సహాయనిధి అందజేసి, వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకున్నారు. విలాస వంతమైన జీవితాన్ని వదిలి...అనునిత్యం సాధారణ జనం మధ్య తిరుగుతూ, జనంతో పాటు...జగనన్న మనసు గెలిచిన ఎమ్మెల్యే అయ్యారు. ఆయనే శంగవరపకోట శాసన సభ్యులు కడుబండి శ్రీనివాసరావు. ఎమ్మెల్యేగా ప్రజలందరి అభిమానాన్ని సంపాదించిన కడుబండి జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కథనం.

ప్రజాశక్తి - జామి

ఐఎఎస్ సాధించి ప్రజలకు సేవ చేయాలని సివిల్స్ కోచింగ్‌కు వెళ్లారు. అదే సమయంలో అమెరికాలోని టెక్సాస్ యూనివర్సిటీలో ఎం.టెక్ సీటు రావడంతో అటు వైపు మొగ్గు చూపారు. అక్కడే ఐటి నిపుణుడిగా మంచి స్థానానికి ఎదిగారు. సుదూరంగా ఉన్నా పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలన్న ఆకాంక్ష బలంగా ఉండటంతో అడపాదడపా అభివృద్ధి (మిగతా..4లో)

అభివృద్ధికి ఎనలేని కృషి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

- నాలుగేళ్లలో నియోజకవర్గానికి సుమారుగా రూ.2500 కోట్లు
- సంక్షేమ పథకాల అమల్లో ముందంజ

ప్రజాశక్తి - జామి, శృంగవరపుకోట, వేపాడ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎన్నడూ లేని విధంగా ఒక్క శృంగవరపుకోట నియోజకవర్గంలోనే సంక్షేమం-అభివృద్ధి కోసం రూ.2500 నుంచి రూ.3వేల మధ్య కోట్లు ఖర్చు చేయడం విశేషం. ముఖ్యమంత్రికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా పాలన ప్రజాపక్షంగా సాగించాలన్న సంకల్పంలో భాగంగా ఎస్.కోటను ఎమ్మెల్యే అభివృద్ధి పథంలో నడిపేందుకు అహర్నిశలూ కృషి చేస్తున్నారు. అలాగే ప్రతి పేదవాడికి ఇల్లు అందించడమే ధ్యేయంగా ఎమ్మెల్యే పని చేస్తున్నారు. ప్రధానంగా పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ.364 పనులకు గాను రూ.113 కోట్లు ఖర్చు కాగా, ఆర్అండ్‌బి శాఖ ద్వారా 10 పనులకు రూ.52 కోట్లు విడుదల అయ్యాయి. మరోవైపు గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా 583 పనులకు రూ.79 కోట్లు విడుదలయ్యాయి. విద్యకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి ప్రతి పేదవాడు ఉన్నతస్థాయికి ఎదిగేలా అధిక నిధులు కేటాయిస్తున్నారు. నియోజక వర్గంలో నాడు-నేడు కింద ప్రభుత్వ బడుల్లో 182 పనులకు రూ.35.5కోట్లు, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా 11 పనులకు రూ. 25.5 కోట్లు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఇరిగేషన్ శాఖ ద్వారా 319 పనులకు రూ.39కోట్లు, గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 3138 పనులకు రూ.548కోట్లు ఖర్చు చేశారు. ఇలా నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి పనులకు రూ.సుమారుగా 3వేల కోట్లు నిధులు కేటాయించారు.

గడప గడపలో ముందు...

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు చేపడుతున్న గడప గడపకూ ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. ప్రజల వద్దకు వెళ్లి వారి సాదక బాధకాలు తెలుకోవడంలో ఎమ్మెల్యే ముందువరుసలో ఉన్నారు. నియోజకవర్గంలో 86,234 కుటుంబాలకు గానుఇప్పటి వరకు 58 వేల కుటుంబాలను ఎమ్మెల్యే గడప గడప కార్యక్రమం ద్వారా పలకరించి వారి సమస్యలు విన్నారు. గ్రామాల్లో ప్రధాన సమస్యలు గుర్తించి, వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నారు.

అభివృద్ధి పని	పనుల సంఖ్య	నిధులు (కోట్లు)
నూతన సచివాలయాలు	104	37.85
సి సి రోడ్లు	102	35.77
రైతు భరోసా కేంద్రాలు	97	21.14
వెల్ నెస్ సెంటర్లు	85	14.88
బల్క్ మిల్క్‌సెంటర్లు	96	15.50
డిజిటల్ లైబ్రరీలు	41	6.56
	మొత్తం	131.70

శృంగవరపుకోట నియోజక వర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఎనలేని కృషి చేస్తున్నారు. గత నాలుగేళ్లలో ఎమ్మెల్యే కీలక సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఎప్పటి నుంచో విశాఖ-అరుకు రోడ్డు అభివృద్ధికి నోచుకోక, రోడ్డు ప్రమాదాల బారిన ఎందరో మృతి చెందిన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఆ రహదారి అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగానే రూ.20కోట్లు నిధులు మంజూరుకు కృషి చేశారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న కొత్తవలస ఆర్ఓబి నిర్మాణ పనులు చేపట్టారు. నియోజక వర్గంలో 7 పనులకు గాను, రూ.11.90 కోట్లు నిధులు మంజూరుకు ఎమ్మెల్యే కృషి చేశారు. జలజీవన్ మిషన్ ద్వారా నియోజకవర్గంలో రూ.99 కోట్లు మంజూరు చేయించి, తాగునీటి సమస్య పరిష్కారానికి పాటుపడ్డారు. ఎస్.కోట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధిలో భాగంగా 100 పడకల ఆస్పత్రి మంజూరు చేసి, పేదలకు ప్రభుత్వ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. నియోజకవర్గంలో 5 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు నూతన భవనాలు మంజూరు చేయగా, రూ.8 కోట్లు నిధులతో వాటిని నిర్మిస్తున్నారు.

కాల్ సెంటర్ ద్వారా సమస్యలు గుర్తింపు

నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నారు. రాబోయే ఏడాదిలో మరిన్ని అభివృద్ధి పనులు చేసి, మళ్లీ జగన్మోహన్ రెడ్డిని అధికారంలోకి తీసుకొచ్చేలా ప్రజల ఆదరాభిమానాలు పొందుతామని, ప్రజలు తప్పకుండా ఆశీర్వదిస్తారని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజా సంక్షేమమే ఎమ్మెల్యే ధ్యేయం

లక్కవరపుకోట ఎంపిపి గేదెల శ్రీనివాసరావు

ప్రజాశక్తి - లక్కవరపుకోట

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పనిచేస్తున్నారని ఎంపిపి గేదెల శ్రీనివాసరావు అన్నారు. ఎమ్మెల్యే కడుబండి పుట్టినరోజు సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. మరిన్ని విషయాలు ఆయన మాటల్లోనే... గ్రామ అభివృద్దే ధ్యేయంగా ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పనిచేస్తున్నారు. గత పాలకులకు ఆయనకు అభివృద్ధిలో చాలా తేడా కనిపిస్తుంది. మండలంలోని గ్రామాలతో పాటు విశాఖ - అరకు జాతీయ రహదారి, పారిశ్రామిక ప్రాంతంగా విస్తరిస్తున్న ఈ మండలంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. మండలంలోని ప్రజలందరికీ అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నారు. శాశ్వతమైన పనులు చేయాలని నిర్ణయించారు. ముఖ్యంగా తాగునీటి కోసం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. నిరంతరం తాగునీరు ఇవ్వాలనేదే ఆయన ఉద్దేశ్యం. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చురుకైన పాత్ర వహించి రాష్ట్రంలోనే ఉత్తమ ఎమ్మెల్యేగా పేరుగాంచారు. మండల ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నదే ఆయన ఆలోచన. అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు.

ఎస్.కోటకు కడుబండి పదో రత్నం

వైసిపి జామి మండల కన్వీనర్ జి.రవికుమార్

ప్రజాశక్తి - జామి

రాష్ట్ర ప్రజలకు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు ఇచ్చి, ఎస్‌కోట నియోజకవర్గానికి ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావును పదో రత్నంగా పంపించారని వైసిపి మండల కన్వీనర్ జి.రవికుమార్ అన్నారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా ప్రజాశక్తి ప్రత్యేక సంచిక ఇంటర్వ్యూలో రవికుమార్ ఎమ్మెల్యేతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. మరిన్ని వివరాలు ఆయన మాటల్లోనే.. నీతి నిజాయితీ గల పాలన అందిస్తున్న జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఎమ్మెల్యే పని చేస్తున్నారు. బేసజాలు లేకుండా, చిన్న పెద్ద అన్న తారతమ్యాలు లేకుండా అందరితో కలిసిపోయే స్వభావం ఎమ్మెల్యే సొంతం. ఎమ్మెల్యే హోదాలో ఎక్కడో సిటీల్లో ఉంటారన్న భావనను రూపుమాపి, ప్రజల మధ్య అనునిత్యం తిరుగుతూ, ప్రజా సేవ చేస్తున్న నాయకుడుగా గుర్తింపు పొందారు. తెల్లవారి 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రజా కార్యక్రమంలో ఉంటూ, సమస్యలపై స్పందించిన తీరు అభినందనీయం. జిల్లాలోనే అత్యధికంగా ముఖ్య మంత్రి సహాయ నిధి తీసుకొచ్చి, పేదలను ఆదుకున్న ఎమ్మెల్యేగా కష్టపడి పని చేస్తూ పేదలకు అండగా ఉంటున్నారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తూ, నాడు - నేడు పనులు ద్వారా మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు. గత ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు నిలిచిపోయిన సందర్భంలో నియోజకవర్గంలోని ఆఖరు గింజ వరకు కొనుగోలు చేసేలా కృషి చేశారు. సమస్యలపై అమరావతి స్థాయిలో పని చేస్తూ, ప్రజలకు చేరువగా ఉన్న శాసన సభ్యులుగా గుర్తింపు సాధించి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారు.

పుట్టింది పల్లె ప్రాంతమే అయినా...అగ్రరాజ్యంలో స్థిరపడిన అసాధారణ వ్యక్తి ఆయన. నెలకు కోట్లలో ఆదాయం ఇచ్చే సాఫ్ట్ వేర్ కంపెనీలను, అమెరికాలోని సంపన్న లైఫ్ స్టైల్‌ను తృణ ప్రాయంగా వదిలేశారు. రాజకీయాల ద్వారా ప్రజలకు ఏదో మంచి చెయ్యాలన్న తపన ఆయన్ని అన్ని వదిలేసి పుట్టిన ప్రాంతానికి వచ్చేలా చేసింది. ఆయనెవరో కాదు.. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రజాశక్తి ప్రత్యేక సంచికలో ప్రజలకు తెలియని మరిన్ని విషయాలు...

రూ.కోట్ల ఆదాయం వదులుకుని.. సామాన్య జీవితం

ప్రజాశక్తి - జామి, శృంగవరపుకోట

అందరిలాగే వ్యవసాయ కుటుంబం నుంచి ఉన్నత చదువులు కోసం అమెరికా వెళ్ళిన వ్యక్తి ఆయన. అమెరికా వెళ్ళిన అనతి కాలంలోనే సాఫ్ట్ వేర్ ఇంజనీరుగా పేరుగాంచారు. అంతటితో ఆగని ఆయన అక్కడే ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీని స్థాపించి కోట్ల రూపాయలు సంపాదించారు. సతీమణి అమెరికాలో కేన్సర్ స్పెషలిస్ట్ కావడం, ఇద్దరు పిల్లలను మెడిసిన్ చదివిస్తూ, అక్కడే స్థిరపడ్డారు. అమెరికాలో 20 ఎకరాలు సొంత ఇల్లు నిర్మించుకుని విలాసవంతమైన జీవితాన్ని అనుభవించే కుటుంబాల్లో కడుబండి ఒకరు. కానీ పుట్టిన దేశానికి, కన్న ప్రాంతానికి ఏదో చేయాలన్న ఆశయం. పిన తండ్రి మాజీ ఎమ్మెల్యే వంగపండు నారాయణ అప్పలనాయుడు వారసత్వాన్ని అందిపుచ్చుకుని రాజకీయాల్లో ప్రజా సేవ చేయాలని అనుకున్నారు. అనుకున్నదే తడవుగా, అగ్రరాజ్యంలో అన్ని వదిలేసి, దేశానికి వచ్చేసిన వ్యక్తి కడుబండి. అందరిలాగే ఆయన కూడా ఒక రాజకీయ పార్టీలో చేరి, ఎమ్మెల్యేగా పోటీ చేశారు. అక్కడ ఓటమి చవిచూసినా, దృఢ సంకల్పంతో వెనకడుగు వేయకుండా అలుపెరగని ప్రయత్నం చేసి, నేడు ఎస్. కోట ఎమ్మెల్యేగా ప్రజలకు అందుబాటులో ఉంటున్న శాసన సభ్యులుగా ప్రజల మనసు గెలిచారు. సంపన్న లైఫ్ స్టైల్‌ను వదిలేసి, ఓ సాధారణ వ్యక్తిగా ప్రస్తుతం కొత్తవలసలో ఇల్లు కట్టుకుని అక్కడ నుంచి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అమెరికా ఎమ్మెల్యే అని ప్రత్యర్థుల మాటలను మటుమాయం చేస్తూ, నియోజక వర్గంలో 80 శాతం కుటుంబాలను నేరుగా కలిసి వారి యోగక్షేమాలు తెలుసుకుని, జగన్మోహన్‌రెడ్డికి అత్యంత ఇష్టమైన వ్యక్తిగా పని చేస్తున్నారు.



గడపగడపకు కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

సిఎం జగన్‌మోహన్‌రెడ్డితో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు దంపతులు

సిఎం జగన్‌మోహన్‌రెడ్డితో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాటామంతీ


రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు


మంత్రి బొత్స సత్యనారాయణతో కలిసి నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

రాజకీయ ప్రస్థాన చిత్రమాలిక


టిటిడి చైర్మన్ సుబ్బారెడ్డితో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు దంపతులు



జగనన్న సురక్షలో ధ్రువపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే


నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు


గడపగడపకు కార్యక్రమంలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే


శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడుబండి

విశాఖ ఎమ్‌పి ఎంవివి సత్యనారాయణతో ఎమ్మెల్యే కడుబండి

జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుతో కలిసి నూతన భవనాలకు ప్రారంభోత్సవాలు చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ; ఆస్పత్రిలో బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

ప్రజా సేవకై రాజకీయాల్లోకి

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలపై దృష్టి పెట్టేవారు. పరిచయం ఉన్న పలువురు ఐఎఎస్‌ల ద్వారా సొంతూరితోపాటు పొరుగు గ్రామాల అభివృద్ధికీ పాటు పడేవారు. అయినా ఇంకా ఏదో చేయాలన్న పట్టుదలతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. సుమారు పాతికేళ్లు అగ్రరాజ్యం అమెరికాలో విలాసవంతమైన జీవితాన్ని గడిపిన ఆయన నేడు నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ...అధినేత మెచ్చిన ఎమ్మెల్యేగా సుస్థిర స్థానాన్ని సంపాదించారు. గడప గడప కార్యక్రమాన్ని ఎంతో పట్టుదలతో నిర్వహిస్తూ...రాష్ట్రంలోనే ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన ఎమ్మెల్యేల సరసన నిలిచారు.

వ్యవసాయ కుటుంబం నుంచి అగ్రరాజ్యంలో ఐటి నిపుణులుగా

దత్తిరాజేరు మండలంలోని గుచ్చిమి ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు స్వగ్రామం. రైతు కుటుంబానికి చెందిన కడుబండి రామునాయుడు, సింహాచలం దంపతులకు ఆయన మొదటి సంతానం. తండ్రి ఉపాధ్యాయుడు కావడంతో ఉన్నతమైన విద్య అభ్యసించాలని కోరుకునే వారు. సొంతూరులో ఐదోతరగతి పూర్తయ్యాక పొరుగున ఉన్న మరడాంలో హైస్కూల్ విద్య పూర్తిచేశారు. తర్వాత విజయనగరంలోని ఎంఆర్ కాలేజీలో ఇంటర్.. కాకినాడ జెఎన్‌టియులో ఇంజినీరింగ్ చదివారు. ఐఎఎస్ కావాలని హైదరాబాద్‌లోని ఆర్‌సి రెడ్డి కోచింగ్ సెంటర్‌లో చేరారు. అదే సమయంలో అమెరికాలోని టెక్సాస్ యూనివర్సిటీలో ఎంఎస్ (ఎంటెక్) సీటు కోసం దరఖాస్తు చేయడంతో స్కాలర్ షిప్ కోటాలో సీటు వచ్చింది. దీంతో కోచింగ్ పూర్తి కాకుండానే అమెరికాకు పయనమయ్యారు.

ఎన్నో అనుభవాలు... మరెన్నో ఎదురుదెబ్బలు

ఎమ్మెల్యేగా ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం అంటే... కష్టబడి పని చేయాలి...కానీ ప్రస్తుత రాజకీయాల్లో అంత సులువు కాదు. ప్రజాసేవ చేయడం ఒక భాగమైతే...ప్రత్యర్థుల రాజకీయాలను తట్టుకుని పని చేయడం మరో భాగం...వీటన్నింటినీ తట్టుకుని ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు తగ్గట్టు...పని చేయడానికి ఎంతో కష్టబడాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలోనే అధినేత ఆదేశాల మేరకు గడప గడప కార్యక్రమాన్ని అకుంఠిత దీక్షతో చేపట్టారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు సుమారుగా 58 వేల గడపలకు వారి యోగ క్షేమాలు తెలుకున్నారు. మిగతా ఇళ్లను కూడా కలవనున్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధితో చేరువ

నియోజకవర్గంలో ఎన్నో కుటుంబాలు అనారోగ్య సమస్యలతో పాటు...కష్ట కాలంలో ఉన్నారు. వీటికి కొంత చేదోడు కావాలంటే...ముఖ్య మంత్రి సహాయ నిధి ఒక్కటే మార్గమని భావించి, నియోజకవర్గంలో ఇప్పటి వరకు సుమారుగా రూ.9కోట్లు వరకు నిధులు తెప్పించి, బాధితులకు అండగా నిలిచారు. నియోజక వర్గం అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు ప్రభుత్వం ద్వారా చేపట్టారు. జగన్మోహన్ రెడ్డి అడుగుజాడల్లో ప్రజలకు మరింత సేవ చేయాలన్న తపన ఆయనలో రోజురోజుకూ పెరుగుతోంది. ఆదిశగానే ఆయన పయనం సాగుతోంది.

ఎమ్మెల్యే కడుబండి బయోడేటా

పేరు : కడుబండి శ్రీనివాసరావు
వయసు : 57ఏళ్లు
తల్లిదండ్రులు : రామినాయుడు, సింహాచలం
స్వగ్రామం : గుచ్చిమి, దత్తిరాజేరు మండలం
ప్రస్తుత నివాసం : అర్ధన్నపాలెం, కొత్తవలస
ప్రాథమిక విద్య : ఐదో తరగతి వరకు గుచ్చిమి పాఠశాల, ఆరు నుంచి పదో తరగతి మరడాం జెడ్‌పి హైస్కూలు, ఇంటర్ విజయనగరం ఎంఆర్ కాలేజి
ఉన్నత విద్య : బిటెక్ (జెఎన్‌టియు కాకినాడ), ఎంటెక్ టెక్సాస్ యూనివర్శిటీ, అమెరికా
భార్య : మధు
పిల్లలు : కుమార్తె అనీషా, కుమారుడు నీరజ్

స్వచ్ఛమైన పల్లె భాష

సాధారణంగా అందరూ ఆయనను ఎన్ఆర్ఐ అని అనుకుంటారు. ఉన్నత చదువు, ఉద్యోగం, వ్యాపారాల నిమిత్తం అమెరికాలో స్థిరపడినా ఇంజినీరింగ్ వరకు ఇక్కడే చదివారు. సుదీర్ఘ కాలం గజపతినగరం ఎమ్మెల్యేగా పని చేసిన వంగపండు నారాయణ అప్పలనాయుడు, సమితి ప్రెసిడెంట్‌గా పనిచేసిన కడుబండి చిన సూర్యనారాయణ ఈయన కుటుంబానికే చెందిన వారు కావడంతో చిన్న నాటి నుండే పల్లె రాజకీయాలపై మక్కువ ఉండేది. అమెరికాలో ఉన్న సమయంలో ఇక్కడ స్నేహితులైన ఐఎఎస్‌ల సహకారంతో సొంతూరితో పాటు పక్క గ్రామానికి చెందిన 200 ఎకరాలకు సాగునీరు అందేలా పోతులగెడ్డపై లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణానికి కృషి చేశారు. ప్రత్యక్ష రాజకీయాల వైపు మొదట్లో ఆయనకు అంత ఆసక్తి లేదు. 2009లో పెదనాన్న వంగపండుకు గజపతినగరం ఎమ్మెల్యే టిక్కెట్ రాలేదు. ఆర్‌సి రెడ్డి కోచింగ్ సెంటర్‌లో ఉన్నప్పుడే అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డితో ఏర్పడిన పరిచయంతో పెదనాన్న టిక్కెట్ విషయమై చర్చించినా ఫలితం దక్కలేదు. స్వతంత్ర అభ్యర్థిగా పెద నాన్న పోటీకి సిద్ధపడుతున్న నేపథ్యంలో పలువురు కార్యకర్తలు కడబండిని పోటీ చేయాలని ఒత్తిడి చేశారు. స్వతంత్రంగా పోటీ చేయడం ఇష్టం లేక ప్రజారాజ్యం పార్టీ తరుపున 2009 ఎన్నికల్లో గజపతినగరం నుంచి అనివార్యంగా పోటీ చేశారు. వైఎస్ కుటుంబంతో ఉన్న సాన్నిహిత్యంతో వైసిపిలో చేరారు. ఈనేపథ్యంలోనే ఎస్.కోట నుంచి పోటీకి దిగారు. ఆయనపై ఉన్న అభిమానంతో ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించారు. ఈ నాలుగేళ్ల పాలనలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించారు. గడప గడపకూ వెళ్తూ వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు.

అడపా ఈశ్వరరావు ఎంపిటిసి, ఆకులసీతంపేట	పి.వి.రమణ ఎంపిటిసి, అరిగిపాలెం	ఆర్.రాజేష్ ఎంపిటిసి, ఆతవ	సుంకరి రమణమ్మ సర్పంచ్, ఆకులసీతంపేట	దుల్ల లక్ష్మి సర్పంచ్, అరిగిపాలెం	గొంప వేమనరాము సర్పంచ్, ఆతవ	డి.లక్ష్మి సర్పంచ్, ఓబలయ్యపాలెం	డి.ముత్యాలమ్మ వైస్ ఎంపిపి-2	సిహెచ్.పద్మావతి నెట్ కేఫ్ మెంబర్
అడపా ఈశ్వరరావు ఎంపిటిసి, గుడివాడ	పి.వి.రమణ ఎంపిటిసి, జాకేరు	ముత్యాలమ్మ ఎంపిటిసి, కెజి పూడి	బల్లంకి వరలక్ష్మి సర్పంచ్, బల్లంకి	కర్రి యశోద సర్పంచ్, బానాది	కోలా సతీష్ సర్పంచ్, చామలాపల్లి	ఎం.జగన్నాధం సర్పంచ్, పికెఆర్ పురం	ఎం.అర్జునమ్మ సర్పంచ్, వేపాడ	ఎన్.వెంకటరావు మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు
ఆకుల సత్యనారాయణ ఎంపిటిసి, సోంపురం	శానాపతి లక్ష్మి ఎంపిటిసి, వల్లంపూడి	గాడి గంగతల్లి ఎంపిటిసి, వేపాడ	బి.రామునాయుడు సర్పంచ్, చిన్నగుడిపాలెం	దండుపాటి ముత్యాలమ్మ సర్పంచ్, డి.ఆర్.పేట	మిడతాన గోపాలస్వామి సర్పంచ్, గుడివాడ	వి.వి.వి.ఎస్.ఎస్.ఎన్.శర్మ సర్పంచ్, రామస్వామిపేట	దుల్ల మహేష్ వైసిపి సీనియర్ నాయకులు	బీల సతీష్ వైసిపి సీనియర్ నాయకులు
పిల్లా లక్ష్మి ఎంపిటిసి, బొద్దాం	వి.వి.చినరామినాయుడు ఎంపిటిసి, ఎంకెఆర్ పురం	హెచ్.లక్ష్మి ఎంపిటిసి, చామలాపల్లి	వంటాకు రాములమ్మ, సర్పంచ్ వంటాకు శ్రీను, ఉప సర్పంచ్ జగ్గయ్యపేట	బుద్ద చిన్నమ్ములు సర్పంచ్, జాకేరు	పాతబోయిన పెంటమ్మ సర్పంచ్, కరకవలస	నిరుజోగి వెంకటరావు సర్పంచ్, సింగరాయి	బోజంకి శ్రీను మండల జెసి అధ్యక్షులు	ఈర్ల సన్యాసినాయుడు మండల వ్యవసాయ కమిటీ గౌరవ అధ్యక్షుపలు
చిన్నమ్ములు ఎంపిటిసి, నల్లబెల్లి	డి.ముత్యాలమ్మ ఎంపిటిసి, పికెఆర్ పురం	వి.వి.చినరామినాయుడు ఎంపిటిసి, చినగుడిపాలెం	జి.బంగారయ్య సర్పంచ్, కె.జి.పూడి	నౌపడ అరుణ సర్పంచ్, కొంపల్లి	చెలిబోని ముసలినాయుడు సర్పంచ్, కెఆర్ పేట	ఎం.గంగరాజు సర్పంచ్, సోంపురం	డి.గంగునాయుడు వైసిపి సీనియర్ నాయకులు	మెలిపాక రమణ వైసిపి సీనియర్ నాయకులు
హెచ్.లక్ష్మి ఎంపిటిసి, డిఆర్ పేట	రావివరపు రాజేష్ ఎంపిటిసి, సింగరాయి	రుద్ర అంజలి సర్పంచ్, వల్లంపూడి	బీల రాజేశ్వరి సర్పంచ్, వావిలపాడు	నాగిరెడ్డి కనకరాజు సర్పంచ్, ముకుందపురం	జి.దేవి సర్పంచ్, ఎన్.కె.ఆర్.పురం	నాగిరెడ్డి సూర్యకుమారి సర్పంచ్, నల్లబెల్లి	బొద్ద అప్పలనాయుడు వైసిపి సీనియర్ నాయకులు	వేపాడ మండలం విజయనగరం జిల్లా

వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు - కొత్తవలస మండలం విజయనగరం జిల్లా

సమగ్ర ప్రణాళికతోనే అభివృద్ధి

అన్నదాత ఆర్థిక పరిపుష్టి సాధించడంతోనే ఏ ప్రాంత అభివృద్ధి అయినా సాధ్యమవుతుంది. ఇందులో ఎలాంటి అతిశయోక్తి లేదు. ప్రభుత్వ నిర్ణయాలు కూడా వ్యవసాయాభివృద్ధికి పాటుపడే అన్నదాతకు అండగా ఉండేలా తీసుకోవాలి. ఈ నేపథ్యంలోనే మండల సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఎంతయినా ఉంది. వాస్తవానికి మండలంలో అత్యధిక ప్రజలు వ్యవసాయ ఆధారితంగానే జీవనం సాగిస్తున్నారు. చిన్న, సన్నకారు రైతులు అధికం కావడంతో వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్న వారే ఎక్కువ. కూలి పనులు, క్వారీ కార్మికులుగా కాయకష్టం చేసుకున్న వారు కూడా వేలల్లోనే ఉన్నారు. విద్య, వైద్యం, ఉపాధిపై దృష్టిసారించాల్సి ఉంది. ఇలాంటి తరుణంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగితే తప్ప అభివృద్ధి బాటలు వేయడం అసాధ్యం. ఈ నేపథ్యంలో మండల అభివృద్ధికి అవకాశాలు, పాలకులు దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది....



ప్రజాశక్తి-జామి

జామి మండలంలో 14,855 కుటుంబాలున్నట్లు 2011 జనాభా లెక్కలు చెబుతున్నాయి. నేటికీ 18,578 తెల్లరేషన్ కార్డులున్నాయంటే, మండలంలోని దారిద్ర్యరేఖకు దిగువనున్నవారి పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. వ్యవసాయం ఒక పెద్ద పరిశ్రమ. ప్రభుత్వ విధానాలతో ఆ వ్యవసాయం రోజురోజుకూ కనుమరుగువుతోంది. ఈ నేపథ్యంలోనే వ్యవసాయాభివృద్ధికి ప్రణాళికా బద్ధంగాపాటు పడితే, మండల సమగ్రాభివృద్ధి సాధ్యమై తీరుతుంది. ఖరీఫ్ సాగుకు ప్రభుత్వం పెద్దపీట వేసి, మండలంలోని అన్ని ప్రాంతాలకు సాగునీటి అందించే చర్యలు వేగవంతం చేయాలి. తాటిపూడి ఆయకట్టు స్థిరీకరణ కృషి చేయాలి.

సాగుకు ప్రోత్సాహం అందిస్తే..

జామి మండలంలో ముఖ్యంగా వరి, కూరగాయలు, మామిడి సాగు ఆధారంగా రైతులు జీవనం సాగిస్తున్నారు. వరికి ప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతుధర రైతులకు గిట్టుబాటు కావడం లేదు. కూరగాయలు పండించే రైతులకు సైతం గిట్టుబాటు ధర రాలేదు. ప్రభుత్వ ఆధ్వర్యంలో రైతు బజార్లు నిర్వహించడం, కూరగాయల నిల్వలకు శీతలీకరణ గిడ్డంగులు ఏర్పాటు చేయడంపై పాలకులు దృష్టిసారించాలి. మామిడి ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలి. ఈ ప్రాంతంలో పండిన మామిడిలో అధిక భాగం ఢిల్లీ, కోల్‌కత్తా వంటి ప్రాంతాలకు ఎగుమతి అవుతుంటాయి. అక్కడ వ్యాపారులు చెప్పిన ధరకే రైతులు సరుకు ఇచ్చేయాల్సి వస్తోంది. ఒక్కోసారి మామిడి బుట్టకు కనీసం రూ.100 కూడా రాని పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈ ప్రాంతంలో మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పితే, ఇక్కడ రైతాంగానికి లబ్ధిచేకూరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

24 గంటల వైద్యం

మండల ప్రజలకు అత్యవసర వైద్యం అవసరమైతే జిల్లా కేంద్రాస్పత్రి లేదా విశాఖ కెజిహెచ్‌ను ఆశ్రయించాల్సి వస్తోంది. జామి, అలమండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొని సౌకర్యాలు మెరుగుపరిస్తే కొంతవరకు ప్రజలకు ఇబ్బందులు తొలగుతాయి. ఇప్పటి వరకు పిహెచ్‌సి కేవలం ప్రాథమిక చికిత్సల కేంద్రాలుగానే ఉంటున్నాయి. మలేరియా, టైఫాయిడ్ జ్వరాలకు కూడా పిహెచ్‌సి కన్నా, ఆర్‌ఎంపిలనే ఆశ్రయిస్తున్నారు. అత్యధిక డోస్‌ల యాంటీబయాటిక్ మందులు వినియోగంతో ప్రాణాలు పోగొట్టుకుంటున్న వారు అత్యధికం. ఒక్కో పిహెచ్‌సిలో కనీసం పది పడకలు అందుబాటులో ఉండి, వైద్యులు నిరంతరం పర్యవేక్షణ ఉంటే సామాన్యులకు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కలుగుతుంది. మెరుగైన వైద్యాన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందించగలిగితే, ఈ ప్రాంత వ్యవసాయధారిత కుటుంబాలకు అంతకన్నా, చేసిన మేలు మరొకటి ఉండదు. వీటిపై ఆస్పత్రుల అభివృద్ధి కమిటీలతోపాటు మండల ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

భౌగోళిక స్వరూపం

మొత్తం భూమి	31,135.63 ఎకరాలు
పల్లం	13,355 ఎకరాలు
మెట్టు	10,853 ఎకరాలు
ప్రభుత్వ భూమి	6,926 ఎకరాలు

మండల స్వరూపం

పంచాయతీలు	25
రెవెన్యూ గ్రామాలు	28
మొత్తం కుటుంబాలు	14,855
జనాభా	58,066
పురుషులు	28,987
మహిళల	29,079
దళితులు	7091
గిరిజనులు	522
ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు	76
ప్రాథమిక పాఠశాలలు	39
ప్రాథమికోన్నత పాఠశాలలు	05
ఉన్నత పాఠశాలలు	06

రేషన్‌కార్డు వివరాలు

మొత్తం కార్డులు	18,578
అంత్యోదయ	1134
తెల్లరేషన్	17,419

నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధికి..

మండలంలో డిగ్రీలు, పీజీలు, పాలిటెక్నికల్, ఇంజినీరింగ్ పట్టాలు పొంది నిరుద్యోగులుగా ఉన్నవారు వేలాది మంది ఉన్నారు. వీరంతా స్వయం ఉపాధి పొందేలా ప్రతి సచివాలయంలోనూ స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కేంద్రాలు నిర్వహించడం, మండల కేంద్రంలో శాశ్వత శిక్షణ కేంద్రాలు నెలకొల్పి, తద్వారా శిక్షణ పొందిన వారికి బ్యాంకు లింకేజీలతో రుణాలు ఇప్పించే బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలి. తద్వారా వందలాది మందికి ఉపాధి లభిస్తుంది. ఆ దిశగా ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టిసారించాల్సి ఉంది.

జామి మండల కేంద్రం

విద్య దూరభారం

విద్యారంగంలోనూ మండలం వెనుకబడి ఉంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అమ్మఒడి వంటి కార్యక్రమాలతో ఏడాదికి రూ.14 వేలు అందిస్తుంది. నాడు-నేడు కార్యక్రమాలతో అన్ని ప్రభుత్వ బడులను అభివృద్ధి చేస్తోంది. ఇవన్నీ ప్రభుత్వ బడులకు పిల్లలను పంపించే ందుకు దోహదపడతాయి. కానీ నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా ఎల్‌కెజి నుంచి రెండో తరగతి వరకు గ్రామ బడిలో ఉంచి, మూడు నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థులను హైస్కూల్లో విలీనం చేస్తున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటి వరకు చదువుకున్న వారు కూడా ఇకపై చదువులు మానేసి డ్రాపౌట్లుగా మారే అవకాశం ఎక్కువగా ఉంది. ఎందుకంటే ఓ గ్రామం నుంచి హైస్కూల్‌కు వెళ్లాలంటే సుమారుగా 5 నుంచి 10 కిలో మీటర్లు వెళ్లాల్సి వస్తుంది. దీంతో మూడు, నాలుగు, ఐదు తరగతులు చదువుతున్న చిన్నారులను హైస్కూల్‌కు పంపడం సాధ్యం కాదు. ఈ నేపథ్యంలో డ్రాపౌట్స్ పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. తాజాగా విలీన ప్రక్రియతో ఈ ఏడాది ప్రభుత్వ బడుల్లో గణనీయంగా విద్యార్థులు తగ్గిపోవడమే అందుకు నిదర్శనం. మరోవైపు విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉంది.

విజయరామసాగర్ కార్యరూపం దాల్చేదెప్పుడు?

ఎమ్మెల్యేపై రైతుల ఆశలు

ప్రజాశక్తి -వేపాడ

సుమారు 30 ఏళ్ల కావస్తున్నప్పటికీ విజయరామసాగర్ ప్రాజెక్టు నిర్మాణం మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉంది. ప్రభుత్వాలు మారినప్పుడల్లా శంకుస్థాపన చేయడమే తప్ప పనులు చేపట్టేందుకు నిధులు విడుదల చేయడం లేదు.

వేపాడ మండలం కొండగంగుబూడి రెవెన్యూ పరిధిలోని విజయ రామ సాగర్ నిర్మాణానికి పలు రాజకీయ పార్టీలు శంకుస్థాపనలు చేసి నేటికి 30ఏళ్లు అవుతుంది. విజయనగరం, విశాఖ జిల్లాల సరిహద్దు ప్రాంతంలో రెండు కొండల మధ్య ప్రవహిస్తున్న ఇసుక గెడ్డకు అడ్డంగా ఈ ప్రాజెక్టును నిర్మించతలపెట్టారు. ఎస్.కోట నియోజకవర్గం పరిధిలో శృంగవరపుకోట, వేపాడ, లక్కవరపుకోట మండలాల రైతులకు సాగునీరు అందించే ఉద్దేశంతో 1981 జనవరి 9న ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి గొర్లె శ్రీరాములునాయుడు శంకుస్థాపన చేశారు. ఆ తరువాత నీటిపారుదలశాఖా మంత్రి కెఇ ప్రభాకర్ విజయరామసాగర్‌ను పరిశీలించి ప్రారంభోత్సవం చేశారు. రూ.70లక్షలు కేటాయిస్తామని చెప్పారు. కానీ కార్యరూపం దాల్చలేదు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే సుమారు 10వేల ఎకరాల భూములు సస్యశ్యామలమవుతాయి. ఈ జలాశయం పథకం నుండి వేపాడ, శృంగవరపుకోట, ఎస్.కోట, సీతారాంపురం, కృష్ణరాజపురం, జాకేరు, పాటూరు, సోంపురం, ముకుందపురం, కల్లెంపూడి గ్రామాల ఆయకట్టు దారులకు సాగునీరు అందించాలని అప్పట్లో నిర్ణయించారు.

1980 -81లో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రూ. 5.92 లక్షలు కేటాయించగా, అందులోకేవలం రూ.5లక్షలు మాత్రమే ఖర్చు చేశారు. నిధులు లేకపోవడంతో పనులు మధ్యలోనే ఆగిపోయాయి, రెండో విడత గ్రాంటు కింద 1993-94లో రూ.8లక్షలు మంజూరు చేయగా అందులో కేవలం 5లక్షలు మాత్రమే ఖర్చు చేశారు. విజయ రామసాగర్ నుంచి సుమారు 23 చెరువులకు నీరు అందించవచ్చు. తద్వారా సుమారు 10వేల ఎకరాలకు నీరంది ఈ ప్రాంతం సస్య శ్యామలం కానుంది. ఏడాదికి మూడు పంటలు పండే అవకాశం ఉంది. కానీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా నిధులు కేటాయించగా, పనులు చేపట్టకపోవడంతో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉంది. ఈప్రాంతం పూర్తిగా వర్షాధారం కావడంతో రైతులు ఏటా పంటలు పండక తీవ్ర నష్టాలకు గురవుతున్నారు. ప్రాజెక్టుకు అప్పటి విశాఖ డెయిరీ ఛైర్మన్ అడారి తులసీరావు నిధులు మంజూరు చేస్తామని 2001లో ఈ ప్రాజెక్టును సందర్శించిన నేపథ్యంలో ప్రకటించారు. అదే ఏడాది ఏప్రిల్ 20న అప్పటి జిల్లా కలెక్టర్

విజయరామసాగర్

హరిప్రీత్‌సింగ్ సందర్శించి నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. టిడిపి ఎమ్మెల్యేగా పనిచేసిన శోభా హైమావతి కృషితో అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి కెఇ ప్రభాకర్ 2001 మే 1న ఈ ప్రాజెక్టును పరిశీలించి రూ.70లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. తాజా అంచనాలను పంపాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాల్లో నిధులు మంజూరు చేస్తున్నట్లు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. అయినా హామీలు అమలుకు నోచుకోలేదు. ప్రస్తుత ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అయినా దృష్టి సారించి నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

సోంపురం జంక్షన్ నుండి ఆనందపురం వరకు సాగుతున్న రోడ్డు విస్తరణ పనులు

ప్రతి మారుమూల గ్రామానికి రోడ్డు సౌకర్యం

ప్రజాశక్తి - వేపాడ

మండలంలోని ప్రతి మారుమూల గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించేందుకు స్థానిక ఎమ్మెల్యే కడువండి శ్రీనివాసరావు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఈ మేరకు నిధులు మంజూరుకు కృషి చేస్తున్నారు. గతంలో ప్రధాన రహదారి అభివృద్ధికి నోచుకోక ప్రజలు ప్రయాణానికి నరకయాతన అనుభవించేవారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే కడుబండి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి ప్రజల సమస్యను తీసుకెళ్లారు. ఈ మేరకు మండలంలోని అన్ని గ్రామాలకు రోడ్డు విస్తరణ అభివృద్ధి కోసం రూ.39 కోట్లు నిధులు మంజూరు చేయించి శరవేగంగా పనులు జరిగేలా కృషి చేస్తున్నారు. ఎమ్మెల్యే కృషి ఫలితంగా ప్రస్తుతం సోంపురం జంక్షన్ నుండి వేపాడు మీదుగా ఆనందపురం జంక్షన్ వరకూ 16 కిలోమీటర్ల రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. దీంతో మండల ప్రజలు ఎమ్మెల్యేకు అభినందనలు తెలుపుతున్నారు.

ఎమ్మెల్యేతోనే మండలాభివృద్ధి

వైసిపి మండల అధ్యక్షులు సత్యనారాయణ

ప్రజాశక్తి - లక్కవరపుకోట

మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సహకారంతో కృషి చేస్తామని వైసిపి మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ (సింగపూర్) అన్నారు. ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే సహకారంతో మండలం అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. వైసిపి అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో ప్రజల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. అర్హులైన పేదలందరికీ పథకాలు అందుతున్నాయన్నారు. పేదలకు జగనన్న గృహ నిర్మాణ పథకం ద్వారా ఇళ్లస్థలాలు ఇవ్వడమే కాకుండా ఇల్లు కట్టేందుకు కూడా సహకారం లభించడం నిజంగా పేదల అదృష్టం అన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో విద్యా సంక్షేమ అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. నాడు - నేడు ద్వారా పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్లు, తరగతులు నిర్మాణం వంటి మౌలిక వసతులు కల్పించడంతో కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల రూపుదాల్చాయన్నారు. విద్యా వ్యవస్థలో వస్తున్న సమూల మార్పులతో విద్యార్థులందరికీ కార్పొరేట్ విద్య అందుతుందని చెప్పారు.

కడుబండితోనే ఎఎంసి అభివృద్ధి

ఎఎంసి డైరెక్టర్ కొట్యాడ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - లక్కవరపుకోట

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ద్వారానే కొత్తవలస వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రగతి పథంలో సాగు తుందని ఎఎంసి డైరెక్టర్ కొట్యాడ శ్రీనివాసరావు అన్నారు. ఎమ్మెల్యే కడుబండి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. నియోజకవర్గం కూడా ఎంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని చెప్పారు. ఎమ్మెల్యే మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. రైతుల సౌకర్యార్థం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే చొరవతో సంక్షేమ పథకాలు పేదలందరికీ అందిస్తున్న ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతున్నాయని చెప్పారు. తనపై నమ్మకంతో సముచిత స్థానం కల్పించిన ఎమ్మెల్యే కడుబండికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

గ్రామ సచివాలయాల నిర్మాణాలు వేగవంతం

ప్రజాశక్తి - వేపాడ

మండలంలో 18 గ్రామ సచివాలయాలకు నిధులు మంజూరు చేశామని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా ప్రజాశక్తితో మాట్లాడారు. మరిన్ని వివరాలు ఆయన మాటల్లోనే.. ఇప్పటికే ఐదు గ్రామ సచివాలయాలు నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. వారం రోజుల్లో మరో ఆరు గ్రామ సచివాలయాలు ప్రారంభించాలన్న సంకల్పంతో పనులు వేగంగా చేపడుతున్నారు. వేపాడ మండలంలో గ్రామ సచివాలయాలు పనులు మరింత వేగవంతం చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాం. పనులను కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. సిఎం జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి వైపు వేసిన బాటలో నడుస్తూ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాను.

'జగనన్న సురక్ష'తో మెరుగైన సేవలు

ప్రజాశక్తి - శృంగవరపుకోట

జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించబడతాయని స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 1న ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఎస్.కోట మండలంలోని మండలంలోని కొట్టం, గోపాలపల్లి, సంతగైరమ్మపేట, పోతలపల్లి సచివాలయ పరిధిలో జగన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే కొత్తవలస మండలంలోని వీరభద్రపురం, వియ్యంపేట, గనిశెట్టిపాలెం, సంతపాలెం సచివాలయ పరిధిలో జరిగిన జగనన్న సురక్ష

లబ్దిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 'జగనన్న సురక్ష ప్రజల పాలిట శ్రీరామరక్ష అని కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని ఉద్దేశంతో జగనన్న సురక్ష అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. అనంతరం గనిశెట్టిపాలెం, గులివిందాడ పంచాయతీకి సంబంధించి రూ.77.54 లక్షల నిధులతో నిర్మించిన బల్క్‌మిల్క్ సెంటర్, సచివాలయం, ఆర్‌బికెలను ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఇటీవల ప్రారంభించారు.

నిరాడంబరులు, నిస్వార్థపరులు, స్నేహశీలి, నిగర్వి, విద్యా వంతుడు,
సమాజ అభివృద్ధే ధ్యేయంగా అహర్నిశలు పేదల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న
మా ప్రియతమ నాయకులు, శృంగవరపుకోట నియోజకవర్గ శాసనసభ్యులు
గౌ॥ శ్రీ కడుబండి శ్రీనివాసరావు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY
గార్ల రవికుమార్
వైసిపి మండల కన్వీనర్
శ్రీమతి గార్ల సరయు
జెడ్‌పిటిసి, జామి
లగుడు సూర్యనారాయణ
పిఎసిఎస్ ఛైర్మన్
గుడివాడ రాజేశ్వరరావు
జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు
సబ్బవరపు అరుణ
ఎంపిపి
గేదెల వెంకటరావు
వైస్ ఎంపిపి
చొక్కాకుల రమణమ్మ
ఎంపిటిసి, కలగాడ
ముగడ నాగమణి
ఎంపిటిసి, లక్ష్మీపురం
వాక సుధాకర్
ఎంపిటిసి, జామి-1
వేచలపు వరలక్ష్మి
ఎంపిటిసి, జామి-2
చిప్పాడ సూర్యనారాయణ
ఎంపిటిసి, జామి-3
శిరికి నాగేశ్వరరావు
ఎంపిటిసి, తానవరం
పాటిపెరెడ్డి నరసింహనాయుడు
ఎంపిటిసి, జాగరం
ఎ.సుబ్రమణ్యం
సర్పంచ్, చింతాడ
వసి పార్వతి
సర్పంచ్, జాగరం
పి.దేముడమ్మ
సర్పంచ్, తానవరం
జి.ఎర్నిఅప్పలకొండ
సర్పంచ్, లక్ష్మీపురం
బిటికిరెడ్డి రామునాయుడు
సర్పంచ్, జీడివలస
బాచిరెడ్డి సత్యవతమ్మ
సర్పంచ్,కలిగాడ
పాటూరు మణమ్మ
సర్పంచ్, రామయ్యపాలెం
వల్లి క్రిష్ణ
సర్పంచ్, రామభద్రపురం
గుడివాడ క్రిష్ణవేణి
సర్పంచ్, శిరికిపాలెం
కోట పాపయ్య
సర్పంచ్, అలమండ
పిల్లల భవాని
సర్పంచ్, గొడుకొమ్ము
చిప్పాడ లక్ష్మి
సర్పంచ్, జామి
గౌ॥ శ్రీ కడుబండి శ్రీనివాసరావు గారు
శాసన సభ్యులు, శృంగవరపుకోట
వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు
జామి మండలం విజయనగరం జిల్లా

స్నేహశీలి, సహృదయులు, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, శృంగవరపుకోట నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న
నిరంతర శ్రామికుడు, అలుపెరగని సేవకుడు, మా ప్రియతమ నాయకులు శృంగవరపుకోట నియోజకవర్గ శాసనసభ్యులు
గౌ॥ శ్రీ కడుబండి శ్రీనివాసరావు గారికి జన్మదిన శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY MLA SIR
శ్రీ పినిశెట్టి వెంకటరమణ గారు
వైస్ ఎంపిపి, శృంగవరపుకోట
శ్రీ ఎస్.కె.రెహమాన్ గారు
పట్టణ అధ్యక్షులు, వైఎస్ఆర్‌సిపి
శ్రీ వాకాడ రాంబాబు గారు
స్టేట్ ఫోక్స్& క్రియేటివిటీ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్
కడారి జయశంకర్
పుణ్యగిరి ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్
కడారి అప్పయ్య
ఎంపిటిసి
శ్రీ పెనగంటి జగదీష్ గారు
వైఎస్ఆర్‌సిపి నాయకులు
పాల్ కుమార్
వైఎస్ఆర్‌సిపి నాయకులు
శ్రీ బుగత వెంకటేశ్వరరావు గారు
రాష్ట్ర డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు
శ్రీ కూనిరెడ్డి వెంకటరావు గారు
సర్పంచ్, పోతనాపల్లి
శ్రీ ద్వారంపూడి కృష్ణారెడ్డి గారు
వైఎస్ఆర్‌సిపి నాయకులు,
ఎస్.కోట
శ్రీ కామిరెడ్డి రంగా గారు
మండల కమిటీ కన్వీనర్
దాసరి పార్వతి
మార్కెట్ కమిటి డైరెక్టర్
శ్రీ నాదాసరి తాతబాబు గారు
వైసిపి నాయకులు, సీతంపేట
మోపాడ కోటి
వైసిపి నాయకులు
6వ వార్డు మెంబర్
7వ వార్డు మెంబర్
వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు - శృంగవరపుకోట, విజయనగరం జిల్లా